
ANDHRAJYOTHY

ఆంధ్రజ్యోతి

3



శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు
జిల్లా వార్తలు
ఆదివారం 11 ఫిబ్రవరి 2024

మృత్యుశకటంలా దూసుకువచ్చిన ఐరన్ లోడ్ లారీ ఏడుగురిని బలిగొంది. 26 మందిని ఆసుపత్రి పాలు చేసింది. కావలి పట్టణం ముసునూరు టోల్‌గేట్ సమీపంలో చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజాము 2.15 గంటల ప్రాంతంలో జరిగిన ఈ ఘటన ఎన్నో కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. పోలీసులు, క్షతగాత్రుల కథనం మేరకు..



బోల్తాపడిన ఆవులు తరలిస్తున్న లారీ

మృత్యుశకటం!



ప్రమాదానికి కారణమైన ఐరన్‌లోడు లారీ

- జీభత్సం సృష్టించిన ఐరన్‌లోడ్ లారీ
- మొదట లారీని, ఆ తర్వాత బస్సును ఢీకొని...
- ఏడుగురు మృత్యువాత.. 26 మందికి గాయాలు
- డ్రైవర్ నిద్రమత్తు.. మితిమీరిన వేగమే కారణం
- అర్ధరాత్రి మిన్నంటిన ఆర్తనాదాలు
- ముసునూరు టోల్‌ప్లాజా వద్ద ఘోర ప్రమాదం

కావలి/కావలి రూరల్, ఫిబ్రవరి 10 : హైదరాబాదు నుంచి ఆవుల లోడుతో ఓ లారీ తిరుపతి జిల్లా నాయుడుపేటకు శుక్రవారం రాత్రి బయలుదేరింది. అలాగే ఐరన్ లోడుతో జార్ఖండ్ నుంచి చెన్నైకు మరో లారీ (14 చక్రాలు) వస్తోంది. ఇక చెన్నైలో 42 మంది ప్రయాణికులతో శుక్రవారం రాత్రి హైదరాబాదుకు ఓ ట్రావెల్ బస్సు బయలుదేరింది. తెల్లవారు జామున ముసునూరు టోల్‌గేట్ వద్దకు వచ్చే సరికి ఐరన్‌లోడ్ లారీ డ్రైవర్ వేణు నిద్రమత్తే ఈ ప్రమాదానికి కారణమని అధికారులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. హైవేపై ముందు వెళుతున్న ఆవుల లోడ్ లారీని ఓవర్ టేక్ చేయబోయి దానిని ఢీకొట్టాడు. ఆ తర్వాత లారీని అదుపు చేయలేక హైవే డివైడర్‌ను దాటి అవతల వైపు ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టారు.

● శ్రమించిన పోలీసులు, హైవే సిబ్బంది

ప్రమాదం జరిగిన వెంటనే కావలి డీఎస్పీ ఎం వెంకటరమణ, సీఐలు శ్రీనివాసరావు, రాజేష్, నాగభూషణం తమ సిబ్బందితోపాటు హైవే సిబ్బంది, టోల్‌ప్లాజా మేనేజర్ గణేష్ తదితరులు ఘటనా స్థలికి చేరుకున్నారు. భారీ క్రేన్‌లు, జేసీబీల సహాయంతో నుజ్జునుజ్జయిన లారీ, బస్సులలో ఇరుక్కున్న వారిని అతికష్టం మీద బయటకు తీశారు.



లారీ ఢీకొనడంతో నుజ్జునుజ్జయిన బస్సు ముందుభాగం

● బస్సు డ్రైవర్ అప్రమత్తత

మృత్యుశకటంలా దూసుకొస్తున్న భారీ లారీని పసిగట్టిన బస్సు డ్రైవర్ మునుస్వామి తంబిరాన్ చకచక్యంగా వ్యవహరించారు. ఈ ఘటనకు ముందే బస్సు డ్రైవరు టోల్‌ప్లాజా దాటిన తర్వాత కొద్దిసేపు ఆపి తిరిగి బయలు దేరాడు. సరిగ్గా రెండు, మూడు నిమిషాల వ్యవధిలోనే దూసుకొస్తున్న లారీని గమనించాడు. దానిని తప్పించేందుకు రహదారి అంచువరకు బస్సును తిప్పడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సు కూడా వేగంగా వచ్చి ఎదురెదురుగా ఢీకొని ఉంటే ఊహించని రీతిలో పెను ప్రమాదమే జరిగి ఉండేది.

మృతులు వీరే..



లారీ క్లీనర్ పటేల్ దీపక్, తంబిస్వామి, రూప, అంజు సురేష్

తమిళనాడులోని కాంచీపురానికి చెందిన బస్సు డ్రైవరు మునుస్వామి తంబిరాన్ (36), నెల్లూరు జిల్లా రాపూరు మండలం పెను బర్తికి చెందిన ఐరన్‌లోడ్ లారీ డ్రైవర్ సొంటి వేణు (23), హైదరాబాదుకు చెందిన పశువుల లారీ క్లీనర్ పటేల్ దీపక్ (29), బస్సులోని ప్రయాణి కులు పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురానికి చెందిన అంజూరు సురేష్ (33), కృష్ణా జిల్లా నాగాయలంక ఏసుపురానికి చెందిన కొప్పాడి తంబిస్వామి (30), హైదరాబాదుకు చెందిన అటల్ రూప (39), గుర్తు తెలియని ప్రయాణికుడు (25) ఉన్నారు.



ఐరన్‌లారీలో ఇరుక్కున్న డ్రైవర్ వేణు మృతదేహం

● వివిధ ప్రాంతాలకు క్షతగాత్రులు

ఈ ప్రమాదంలో సుమారు 26 మంది వరకు గాయపడ్డారు. 108 వాహనాలు, ప్రైవేటు అంబులెన్స్‌ల ద్వారా క్షతగాత్రులను వివిధ ప్రాంతాల్లోని ఆసుపత్రులకు తరలించారు. కావలి ఏరియా వైద్యశాలకు ఏడుగురిని, నెల్లూరులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఒకరిని, కావలిలోని రెండు ప్రైవేటు ఆసుపత్రులకు 13 మందిని, ఒంగోలులోని కిమ్స్ ఆసుపత్రికి ఇద్దరిని, నెల్లూరులోని కిమ్స్, అపోలో ఆసుపత్రులకు ముగ్గురిని తరలించారు.

● స్తంభించిన ట్రాఫిక్

జాతీయ రహదారికి ఇరువైపులా రెండు లారీలు, బస్సు అడ్డుగా ఉండిపోవడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో వాహనాల్లో వస్తున్న వారు ట్రాఫిక్ ఎందుకు ఆగిందో అర్థంకాక ఇబ్బందులు పడ్డారు. ఆవుల లారీని ఢీకొట్టిన మార్గంలో ఆ లారీ హైవే దిగి కింద బోల్తాపడటంతో ఆ మార్గంలో పోలీసులు వాహనాలను నడిపించారు. ఆ తర్వాత భారీ క్రేన్‌ల సహాయంతో లారీ, బస్సును తొలగించి, ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు ఉదయం 10 గంటల వరకు సమయం పట్టింది.



హైవేపై ఆగిపోయిన వాహనాలు

● ఘటనాస్థలి పరిశీలన

హైవేపై ఘటన జరిగిన ప్రాంతాన్ని, కావలి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, అదనపు ఎస్పీ సౌజన్య, జేసీ ఆదర్శ రాజేంద్రన్, ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి, డీటీసీ బి చందర్, కావలి రవాణా అధికారి సుధాకర్ రెడ్డి, కావలి ఆర్డీవో శీనా నాయక్ తదితరులు పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. కావలి టీడీపీ ఇన్‌చార్జి కావ్య కృష్ణారెడ్డి ఏరియా ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు.



క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలిస్తూ..



ఏరియా ఆసుపత్రిలో క్షతగాత్రులు



ఏరియా వైద్యశాలలో ఎస్పీ, జేసీ, ఆర్డీవో

డీఎంహెచ్‌వో పరామర్శ

నెల్లూరు (వైద్యం) : బస్సు ప్రమాద బాధితులను డీఎంహెచ్‌వో డాక్టర్ పెంచలయ్య శనివారం పరామర్శించారు. మృతుల కుటుంబాలను పరామర్శించిన ఆయన కిమ్స్, మెడికవర్, అపోలో ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వీరికి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులకు సూచించారు.



ఆవులకు మేత వేస్తున్న ఇంజనీరింగ్ విద్యార్థి

ఓ విద్యార్థి ఔదార్యం

కావలి రూరల్ : ఈ ప్రమాదంలో లారీలో ఉన్న ఓ ఆవు మృతి చెందగా, మిగిలిన మూడు ఆవులు, నాలుగు దూడలు ఆకలితో అలమటించాయి. అక్కడకు చేరుకున్న విట్స్ కళాశాల ఇంజనీరింగ్ విద్యార్థి మాదాల జనార్ధన్ ఆ మూగజీవాలను గుర్తించాడు. వెంటనే తన తండ్రి వెంకటేశ్వర్లుకు విషయం చెప్పి ట్రాక్టర్‌లో మేత, నీరు తెప్పించి వాటి ఆకలి తీర్చాడు. అంతేగాక ఈ విషయాన్ని పశుసంవర్ధక శాఖ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాడు. వెంటనే వారు స్పందించి పశువులకు వైద్యసేవలు అందించారు. అనంతరం పశువులను మరో లారీలో నాయుడుపేటలోని గోశాలకు తరలించారు.

నేటి నుంచి ఇంటర్ ప్రయోగ పరీక్షలు

నెల్లూరు (విద్య): ఇంటర్మీడియట్ ప్రయోగ (ప్రాక్టికల్స్) పరీక్షల నిర్వహణకు ఇంటర్‌బోర్డు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఇప్పటికే ఈ నెల 5వ తేదీ నుంచి ఒకేషనల్ విద్యార్థులకు ప్రారంభమైన ప్రాక్టికల్స్ 20వ తేదీ వరకు జరగనున్నాయి. జనరల్ సైన్స్ విద్యార్థులకు ఆదివారం నుంచి రెండు దశల్లో ప్రాక్టికల్స్ పరీక్షలను సీసీ కెమెరాల నీడలో నిర్వహిస్తున్నారు. ఎంపీసీ విభాగంలో 16,567 మంది, బైపీసీ విభాగంలో 2822 మంది మొత్తం 19,567 మంది విద్యార్థులు ప్రాక్టికల్స్ పరీక్షలకు హాజరవుతున్నారు. కొత్త జిల్లా ప్రాతిపదికన 128 కేంద్రాల్లో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆర్ఐవో ఎ.శ్రీనివాసులు తెలిపారు.

● సీసీ కెమెరాల పర్యవేక్షణలో..

ఈ ఏడాది ఎన్నడూ జరగని రీతిలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించేలా సన్నాహాలు చేశామని, కార్పొరేట్‌లకు కళ్లెం వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అవకతవకలు జరిగినా, ల్యాబ్‌ల నిర్వహణ సరిగా లేకున్నా కఠినంగా వ్యవహరిస్తామని, ఎవరినీ ఉపేక్షించేది లేదని, శాఖాపరమైన చర్యలు తప్పవని ఆర్ఐఓ హెచ్చరించారు. పరీక్షల పేరుతో కొన్ని విద్యాసంస్థలు విద్యార్థుల వద్ద నుంచి అనధికార వసూళ్లకు పాల్పడుతూ అవాస్తవాలను మభ్యపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత యాజమాన్యాలపై ప్రత్యేక దృష్టి సారించి బోర్డు నిబంధనలకు అనుణంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఏడాది ప్రాక్టికల్ పరీక్ష పూర్తయిన వెంటనే ఎప్పటికప్పుడు మార్కులను కూడా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారని తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా పరీక్షల కమిటీ (డీఈసీ)ని నియమించారు. అలాగే 400 మంది ఎగ్జామినర్‌లు, 4 ఫ్లయింగ్ స్క్వాడ్స్, హైపవర్ కమిటీ, డీఈసీ సభ్యులను నియమించినట్లు తెలిపారు. విద్యార్థుల వారి సమస్యలను ఫోన్ 0861-2320312 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

కర్లపాళెం వాసుల దీక్ష విరమణ

- మహీధరరెడ్డికి మారిటైమ్ బోర్డు సీఈవో ఫోన్
- 14లోగా సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ



కర్లపాలెం గ్రామస్థులతో కందుకూరు సబ్ కలెక్టరు విద్యాధరి, పోర్టు అథారిటీ అధికారులు

గుడ్లూరు/కందుకూరు, ఫిబ్రవరి 10: తమ సమస్యలు పరిష్కరించాలని, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేస్తూ రామాయపట్నం పోర్టు నిర్వాసిత కర్లపాలెం గ్రామస్థులకు శనివారం కూడా దీక్షల్లో పాల్గొన్నారు. ఈ దీక్షలకు వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నేతలు సంఘీభావం ప్రకటించారు. మూడురోజు లుగా ఎమ్మెల్యే మహీధరరెడ్డి దీక్షలో పాల్గొంటుండగా, శనివారం భవిష్యత్తు ఆందోళనలపై చర్చించారు. అయితే మారిటైమ్ బోర్డు సీఈవో ప్రవీణ్‌కుమార్ ఎమ్మెల్యేకు ఫోన్‌చేశారు. సమస్యలన్నీ బుధవారంలోగా పరిష్కరిస్తామని, కర్లపాలెం గ్రామం, సాలిపేట ఎస్టీ కాలనీవాసులకు ఒక్కో కుటుంబానికి రూ. 9.91 లక్షల చొప్పున ఆర్‌ఆర్ ప్యాకేజీ తక్షణం జమచేయటమేకాక, వారి ప్రస్తుత నివాసాలకు చెల్లించాల్సిన నష్టపరిహారం కూడా చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కర్లపాలెం పునరావాస కాలనీకి అవసరమైన భూసేకరణ కూడా త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకుంటామని, 18 ఏళ్ల నిండిన వారిని కూడా మరో కుటుంబంగా గుర్తించి వారికి కూడా ఆర్‌ఆర్ ప్యాకేజీ వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు.

● నేటి నుంచి వివరాల సేకరణ

ఆదివారం నుంచే లబ్ధిదారుల వివరాలు సేకరణ ప్రారంభించి సోమవారం నగదు జమలు ప్రారంభిస్తామని, బుధవారంలోగా మొత్తం ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని ప్రవీణ్‌కుమార్ ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. దీంతో ఆందోళనను విరమించాలని కర్లపాలెం గ్రామస్థులు నిర్ణయించారు. రాత్రి 8 గంటల సమయంలో సబ్ కలెక్టరు జి. విద్యాధరి, పోర్టు అధికారులు దీక్షా శిబిరం వద్దకు చేరుకుని మీ హామీలన్నీ నెరవేరుతాయి, దీక్షలను విరమించాలని విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారుల విజ్ఞప్తి, ఎమ్మెల్యే సూచన మేరకు దీక్షలను కర్లపాలెం గ్రామస్థులు విరమించారు. అక్కడ దీక్షల కోసం వేసిన షామియానాలను, కుర్చీలను తొలగించారు.

● హామీలు నెరవేర్చకుంటే మళ్లీ దీక్షలు

సీఈవో ప్రవీణ్‌కుమార్, సబ్ కలెక్టరు విద్యాధరి ఇచ్చిన హామీమేరకు బుధవారంలోగా సమస్య పరిష్కారం కాకుంటే తిరిగి ఆందోళనకు సిద్ధపడాలని నిర్ణయించినట్లు తెలిసింది. కాగా శనివారం దీక్షలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సీపీఎంఎల్ నాయకులు నాంచార్లు, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు చిన్ని రాజగోపాల్, సీపీఎం నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, నూతలపాటి వెంకటేశ్వర్లు, జీవీ. కుమార్, గుడ్లూరు ఎంపీపీ పులి రమేష్, పరిసర గ్రామాల సర్పంచులు శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, సుబ్బరామయ్య, జెల్లి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నా కలుద్దాం.. తర్వాత చూద్దాంలే!

- ఎమ్మెల్యేను కలిసేందుకు పెంచలయ్య విశ్వ ప్రయత్నం
- బిజీగా ఉన్నా తర్వాత మాట్లాడదామన్న మహీధర్ రెడ్డి
- ఉత్కంఠ రేపుతున్న కందుకూరు రాజకీయం

కందుకూరు, ఫిబ్రవరి 10 : కందుకూరు నియోజకవర్గ రాజకీయాల్లో గందరగోళం, ఉత్కంఠ కొనసాగుతోంది. మూడు వారాలుగా అధికార వైసీపీలో నెలకొంటున్న పరిణామాలు ఆ పార్టీ కేడర్‌ను అయోమయానికి గురిచేస్తోంది. అలాగే ఎమ్మెల్యే మహీధరరెడ్డి వ్యవహారశైలి కూడా మరింత గందరగోళ పరుస్తోంది. ఇటీవల సీఎం జగన్ సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్న ఆదిశంకర విద్యాసంస్థల చైర్మన్ వంకి పెంచలయ్య ఎమ్మెల్యే మహీధరరెడ్డిని కలిసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. శనివారం ఆయన మహీధర రెడ్డిని కలిసేందుకు కందుకూరు వస్తున్నట్లు ఫోన్ చేయగా 'మీకెందుకు అంత శ్రమ నేనే ఓ కార్యక్రమం కోసం రాజుపాలెంలోని సాయిబాబా గుడి వద్దకు వస్తున్నాను. అక్కడకు రండి కలుద్దామని బదులు ఇచ్చినట్లు తెలిసింది. తీరా పెంచలయ్య అక్కడకు వెళ్లి వేచి ఉండగా మామిడి రైతుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన ఎమ్మెల్యే అక్కడ ఆగకుండా నేరుగా వెళ్లిపోయారు. కొద్దిసేపటికి విషయం తెలుసుకున్న పెంచలయ్య తిరిగి ఎమ్మెల్యేకు ఫోన్ చేయగా 'అమావాస్య పూట ఏం మాట్లాడతారులే ఈరోజు, రేపు మంచిరోజులు కాదు. తర్వాత చూద్దాం' అని చెప్పినట్లు తెలిసింది. తనకు నాలుగైదు రోజులు బిజీ కార్యక్రమాలు ఉన్నాయని, ఆ తర్వాత మాట్లాడదామని కూడా మహీధరరెడ్డి వ్యాఖ్యానించినట్లు సమాచారం. అయితే, వైసీపీ అధినేత జగన్ ఇంతకుముందు కందుకూరు అభ్యర్థులుగా సూచించిన బొట్ల రామారావు యాదవ్, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌లు విఫలమైనట్లే పెంచలయ్య కూడా విఫలమవుతారన్న అభిప్రాయమూ లేకపోలేదు. బుర్రా మధుసూదన్ ఇక్కడి పరిస్థితులు తెలుసు కనుక అసలు పోటీకే ముందుకు రాకపోగా బొట్ల రామారావు ఉత్సాహం చూపినా పార్టీ నిర్దేశించిన లక్ష్యాలను ఆయన చేరుకోలేకపోవటంతో పక్కనపెట్టినట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో పెంచలయ్య మాత్రం అభ్యర్థిగా ఖరారయ్యే వరకు ప్రయాణం కొనసాగుతుందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మహీధరరెడ్డి కూడా అదే ఆలోచనతో ముందుకు సాగుతూ తన సత్తా చాటే విధానంలో అడుగులు వేస్తున్నారు.

దేవదాయ శాఖలో
బదిలీలు

నెల్లూరు (సాంస్కృతికం), ఫిబ్రవరి 10 : దేవదాయ ధర్మాదాయ శాఖలో జిల్లాలో పలు ఆలయాల ఈవోలకు పదోన్నతులు కల్పిస్తూ బదిలీ చేశారు. రాపూరు మండలం పెంచలకోన లక్ష్మీ నృసింహస్వామి ఆలయ ఈవోగా ఉన్న కోవూరు జనార్దన్‌రెడ్డికి ముందస్తు సహాయ కమిషనర్‌గా పదోన్నతి కల్పించి జొన్నవాడ కామాక్షితాయి సమేత మల్లి కార్జున స్వామి ఆలయానికి బదిలీ చేశారు. అక్కడ ఇన్‌చార్జి ఈవోగా బాధ్యతలు నిర్వ హిస్తున్న వీ.గిరికృష్ణను వేదగిరి క్షేత్రానికి పరిమితం చేశారు. అలాగే నెల్లూరు నగరంలోని తల్పగిరి రంగనాథ స్వామి ఆలయ ఈవోగా పనిచేస్తున్న డబ్బుగుంట వెంకటేశ్వర్లుకు ముందస్తు సహాయ కమిషనర్‌గా పదోన్నతి ఇచ్చి తిరుపతి జిల్లా సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయా నికి బదిలీ చేశారు. అలాగే రాయలసీమ జిల్లాలకు ఆర్‌జేసీగా ఉన్న కేవీ సాగర్ బాబుకు డిప్యూటీ కమిషనర్‌గా పదోన్నతి కల్పించి పెంచలకోన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి బదిలీ చేశా రు. ఆయన శనివారం కోన ఆలయానికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

మాదిగలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి

● ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి ● 'యుద్ధభేరి'లో సుబ్బయ్య



నగరంలో ఎమ్మార్పీఎస్ నాయకుల ర్యాలీ

నెల్లూరు(హరనాథపురం), ఫిబ్రవరి 10 : అన్ని రాజకీయ పార్టీలు మాదిగల సంక్షేమాన్ని విస్మరించాయని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మాదిగలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించి ఎంపీ, ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పందిటి సుబ్బయ్య మాదిగ డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం నగరంలోని ఏబీఎం కాంపౌండ్ నుంచి నర్తకీ సెంటర్ వరకు వేలాది మంది మాదిగలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన మాదిగల యుద్ధభేరి మహాసభలో ఆయన మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల్లోనూ మాదిగలకు ప్రాధాన్యం కల్పించాలన్నారు. మాదిగలకు ప్రాధాన్యం ఇచ్చే పార్టీకే తమ మద్దతు ఉంటుందన్నారు. ఏళ్ల తరబడి రాజకీయ పార్టీల జెండాలు మోస్తూ నమ్మ కంగా ఓట్లు వేసి గద్దెనెక్కించడంలో కీలకపాత్ర పోషిస్తున్న మాదిగలకు రాజకీయ ప్రాధా న్యం కల్పించాలనే డిమాండ్‌తో యుద్ధభేరి మహాసభ నిర్వహించామన్నారు. దశాబ్దాల కాలం నుంచి సముచిత ప్రాధాన్యతతో రాజకీయ కేటాయింపులకు నోచుకోని మాదిగలు గత జన్మలో చేసుకున్న పాపమో.. లేక దేవుడిచ్చిన శాపమో.. తెలియటం లేదనని అవేదన వ్యక్తం చేశా రు. మాదిగలను నమ్మించి మోసం చేయాలని ప్రయత్నిస్తే మాదిగల సత్తా చూపి ఇంటికి సాగనంపటానికి కూడా వెనుకాడబోమన్నారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలన్నారు. ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు విద్య, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ప్రాధాన్యత లభిస్తుందన్నారు. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నామన్నారు. ఎట్టకేలకు దేశప్రధాని నరేంద్రమోదీ ఎస్సీ వర్గీకరణకు చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. వర్గీకరణ బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు తెలుపాలని కోరారు. ఈ మహాసభలో ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మంద పెంచ లమ్మ, జిల్లా అధ్యక్షుడు బద్దెపూడి వెంకటరావు, ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్య క్షుడు కుడుముల సుబ్బారావు, నాయకులు రవిరాఘవేంద్ర, విజయకుమార్, తాటిపర్తి రఘురామ్, పలిగిలి చిన్నయ్య, షేక్ రియాజ్, కామేష్, ఎం.కనకేష్ తదితరులు పాల్గొన్నారు.

మనుబోలులో క్షుద్ర పూజల కలకలం

● పోలీసుల అదుపులో నలుగురు మంత్రగాళ్లు


క్షుద్ర పూజల కోసం వేసిన ముగ్గు

మనుబోలు, ఫిబ్రవరి 10: స్థానిక అంబేద్క ర్ నగర్ శ్మశానం సమీపంలో శుక్రవారం రాత్రి నలు గురు వ్యక్తులు క్షుద్ర పూజలు చేయడం కలకలం రేపింది. క్షుద్ర పూజలు చేస్తున్న వారిని గుర్తించి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటనా స్థలాని కి వచ్చి నలుగురు మంత్రగాళ్లను అదుపులోకి తీసుకున్నారు. మనుబోలుకు చెందిన ఓ వ్యక్తి భార్యకు అనారోగ్యంగా ఉండడంతో క్షుద్ర పూజ లు చేస్తే నయమవుతుందని చెప్పడంతో క్షుద్ర పూజలు చేస్తున్నట్లు మంత్రగాడు వివరించా డు. దీంతో ఎస్‌ఐ అజయ్‌కుమార్ మాట్లాడు తూ గ్రామాల్లో క్షుద్ర పూజలు చేయడం నేర మన్నారు. క్షుద్ర పూజలు చేసేవారిని అదుపులోకి తీసుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

● దామరమడుగులో..



బుచ్చిరెడ్డిపాళెం : పల్లిపాళెంకు పక్కనే ఉన్న పెన్నానది తీరం వెంబడి క్షుద్రపూజలు చేసినట్లు శనివారం వెలుగులోకి వచ్చిం ది. అక్కడ ఓ మహిళ బొమ్మ గీసి దీపాలు, కోడిగుడ్లు, నిమ్మకాయలు, గాజులు, కాటుక తదితర వస్తువులతోపాటు నలుపు,తెలుపు,ఎరుపు అన్నం ముద్దలు పెట్టి పూజలు చేసినట్లు తెలిసింది. దీంతో గ్రామస్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా పలుమార్లు ఇక్కడ క్షుద్రపూజలు చేసినట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని క్షుద్రపూజలు చేసే వారి ఆటకట్టించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

క్షుద్రపూజల కోసం గీసిన బొమ్మ

20 మద్యం సీసాల స్వాధీనం

సంగం, ఫిబ్రవరి 10: మండలంలోని చెన్నవరపాడు గ్రామంలో మద్యం బెల్టు దుకాణంపై పోలీసులు శనివారం దాడులు నిర్వహించి 20 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన ప్రసాద్ అనే యువకుడు కూల్‌డ్రింక్ షాపు మాటున మద్యం బెల్టు దుకాణం నిర్వహిస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ నాగార్జునరెడ్డి తన సిబ్బందితో దాడులు నిర్వహించి మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని వృద్ధుడి మృతి


గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం

బిట్రగుంట, ఫిబ్రవరి 10: బోగోలు మండలం కొత్తూరు రైల్వే యార్డు సమీపంలో అస్వస్థతకు గురైన వృద్ధుడు(70) నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడని పోలీసులు శనివారం తెలిపారు. పోలీసుల కథనం మేరకు, ఈనెల 6న గుర్తు తెలియని వృద్ధుడు అక్కడ పడి ఉండటం చూసిన విశ్వనాథరావుపేట గ్రామ కార్యదర్శి చైతన్య 108 వాహనంలో కావలి ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. అనంతరం అదే రోజు మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరు జీజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని, వివరాల కోసం విచారిస్తున్నామని పోలీసులు తెలిపారు. గ్రామ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తునట్లు ఏఎస్‌ఐ చెన్నయ్య తెలిపారు.

బస్సును ఢీ కొన్న మోటారు సైకిల్ : ఇద్దరికి గాయాలు



బస్సును ఢీకొన్న మోటారు సైకిల్

కలిగిరి, ఫిబ్రవరి 10: మోటార్ సైకిల్‌పై వెళ్తూ ఆగిఉన్న బస్సును ఢీకొని శనివారం మండ లంలోని నాగిరెడ్డిపాలెంకి చెందిన నంగన లక్ష్మీరెడ్డి, నంగన రామిరెడ్డి గాయపడ్డాడు. వింజమూరు నుంచి లక్ష్మీరెడ్డి, రామిరెడ్డితో కలిసి నాగిరెడ్డిపాలెంకి మోటారు సైకిల్‌పై వస్తున్నాడు. ఆ సమయంలో బొమ్మరాజు చెరువు వద్ద ప్రయాణికులను దించుతూ బస్సు ఆగి ఉంది. ఈ విషయాన్ని గమనించక అదుపుతప్పి ఢీకొట్టాడు. ఈ ఘటనలో లక్ష్మీరెడ్డి తీవ్రంగా గాయపడగా, రామిరెడ్డి స్వల్పంగా గాయ పడ్డారు. లక్ష్మీరెడ్డిని చికిత్స కోసం నెల్లూరుకి తరలించారు. ఈ విషయమై పోలీసులకు సమాచారం అందినా, ఇంకా కేసు నమోదు కాలేదు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	143
లేయర్ లైవ్	85
స్కిన్ చికెన్	252
స్కిన్‌లెస్	280
లేయర్	145

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ. 5952
వెండి కిలో ధర	రూ. 72,600
వెండి ఒక గ్రాము	రూ. 74.60

గుర్తుతెలియని వ్యక్తి మృతి



నెల్లూరు(క్రైం): నగరంలో వేదాయపాలెం-నెల్లూరు రైల్వే స్టేషన్‌ల మధ్య శుక్రవారం అర్ధరాత్రి రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందా డు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహా న్ని పరిశీలించారు. మృతుడు వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని ఎస్‌ఐ ఎన్ హరిచందన తెలిపారు. మృతుడు తెలుపు, బ్రౌన్ రంగు చెక్స్ ఫుల్ హ్యాండ్ షర్ట్, ఆకు పచ్చ రంగు పైన నలుపు గీతల షార్ట్ ధరించి ఉన్నాడు. కుడి చేతిపై కల్పన అని పచ్చబొట్టు ఉందని, ఆచూకి తెలిసిన వారు రైల్వే పోలీసులను సంప్రదించాలని ఎస్‌ఐ కోరారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్ మార్చురీకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

నేతలు చెప్పిందే వేదం !

● రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతున్న అధికారులు ● సెలవుపై వెళ్తున్న ఉద్యోగులు ● ఇదీ వరికుంటపాడులో పరిస్థితి

వరికుంటపాడు, ఫిబ్రవరి 10: మండలంలోని కొందరు అధికారులు రాజకీయ నాయకుల మాటలను శిరసావహిస్తూ కింది స్థాయి ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తున్నారు. దీంతో ఇప్పటికే కొంత మంది సెలవుపై వెళ్లగా, ఉన్న ఉద్యోగులు సైతం అదేబాటలో నడిచేందుకు సిద్ధమవుతున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం పరిధిలో 12 సచివాలయాలు ఉండగా, వాటి పరిధిలో 9మంది డ్రాయింగ్ డిస్‌బర్స్ ఆఫీసర్స్ (డీడీవోలు) మాత్రమే 24 పంచాయతీల ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తున్నారు. అందులోనూ రాజకీయ ఒత్తిళ్లు తట్టుకోలేక ముగ్గురు సెలవులపై వెళ్లారు. మరొకరు డిప్యూటేషన్‌పై ఇతర ప్రాంతానికి వెళ్లారు. దీంతో మిగిలిన ఐదుగురికి విధి నిర్వహణ భారమైంది. వారు కూడా బదిలీపై వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గిన అధికారులు కిందిస్థాయి సిబ్బందిపై పరోక్షంగా వేధింపులకు పూనుకోవడంతోనే ఇలాంటి పరిస్థితులు తలెత్తాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

● గ్రామ పంచాయతీల్లోనూ అంతే...

ఇక పంచాయతీల పరిధిలో కీలక బాధ్యతలు నిర్వర్తించే కార్యదర్శుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న అధికారపార్టీ నాయకులకు అనుకూలంగా పనులు చేయలేక సతమతమవుతున్నారు. ఒకవేళ ఉన్నతాధికారులను ఆశ్రయించినా ఫలితం లేకుండా పోతుంది.దీంతో ఇక తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పంచాయతీ కార్యదర్శులు తలలు పట్టుకుంటున్నారు. మండలంలో మొత్తం 24మంది పంచాయతీ కార్యదర్శులు పనిచేయాల్సి ఉండగా, 16 మంది మాత్రమే పని చేస్తున్నారు. దీంతో అదనపు బాధ్యతలు నిర్వర్తించడం సవాల్‌గా మారింది. ఎన్నికల సమయం ఆసన్న మవడంతో ఒకవైపు రాజకీయ నాయకులు, మరోవైపు అధికా రుల వ్యవహారశైలి తట్టుకోలేక ఇప్పటికే నలుగురు సెలవుపై వెళ్లిపోయారు. మరొకరు డిప్యుటేషన్ వెళ్లడంతో 11మంది మాత్రమే విధుల్లో ఉన్నారు. ఈ పరిస్థితిని అధికారులకు తెలిపినా, నాయకుల ద్వారా చెప్పించాలని ఆదేశిస్తున్నారు. దీంతో వారు ఎవరి ఆధీనంలో విధులు నిర్వహిస్తున్నామోననే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

● ఆదేశాల్లోనూ తికమక

ఈ క్రమంలో పంచాయతీలకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడంలోనూ రాజకీయ నాయకులు చెప్పినట్లుగా అధికారులు వ్యవహరిస్తుండడంతో ఉద్యోగులు విస్తుపోతు న్నారు. ఇష్టానుసారం ఆదేశాలు జారీ చేస్తుండడంతో పాలనలోనూ రాజకీయ ప్రాబల్యం ఏవిధంగా ఉందో అర్థం అవుతోంది. ఇటీవల తూర్పు కొండారెడ్డిపల్లికి బదిలీపై వచ్చిన ఓ పంచాయతీ కార్యదర్శికి అదనంగా మరో మూడు పంచాయతీల బాధ్యతలు అప్పగించారు. దీంతో దూర ప్రాంతాలకు వెళ్లలేని ఆ ఉద్యోగి మానసిక అనారోగ్యానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో ఇతర మండలానికి బదిలీ చేయించుకొని వెళ్లిపోయాడు. ఇటీవల తిమ్మారెడ్డిపల్లి రెగ్యులర్ కార్యదర్శిని పెద్దిరెడ్డిపల్లికి నియమించినట్లు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయన సెలవుపై వెళ్లారు. అలాగే తూర్పుచెన్నంపల్లికి కేటాయించిన ఓ కార్యదర్శి సైతం విధుల్లో చేరేందుకు నిరాకరించాడు. దీంతో ఆయన స్థానంలో మరో కార్యదర్శిని ఇన్‌చార్జిగా నియమించారు. కాగా పెద్దిరెడ్డిపల్లికి మాత్రం రోజుకొకరికి ఆదేశాలు ఇస్తున్నారు. అయినా ఎవరూ అక్కడ పనిచేసేందుకు ముందుకురా లేదు. ఇదేమిటని అధికారులను ఎవరైనా ప్రశ్నిస్తే ఇతర కారణాలను సాకుగా చూపి ఆ ఉద్యోగులను వేధింపులు గురిచేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వరికుంటపాడు మండలంలోని పరిస్థితులపై దృష్టి సారించాల్సి ఉంది.


వరికుంటపాడు మండల పరిషత్ కార్యాలయం

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మార్పు

● రేబాలవారి వీధిలో సేవలు


రేబాలవారి వీధిలో సిద్ధమైన స్టోన్‌హౌస్‌పేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

నెల్లూరు(హరనాథపురం), ఫిబ్రవరి 10 : నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్‌పార్కు వద్ద ఓ ప్రైవేటు భవనంలో ఉన్న స్టోన్ హౌస్‌పేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని రేబాలవారి వీధిలోని పూర్వపు ప్రభుత్వ చిన్న పిల్లల వైద్యశాల పక్కనున్న భవనంలోకి మార్చారు. శాశ్వత పద్ధతిలో ఈ భవనాన్ని కలెక్టర్ ఆ కార్యాలయానికి కేటాయించారు. దీంతో శిథిలావస్థలో ఉన్న ఈ భవనాన్ని పూర్తి స్థాయిలో ఆధునీకరించారు. దీంతో చిల్డ్రన్స్ పార్కు ప్రాంతంలోని భవనం నుంచి వస్తుసామగ్రిని నూతన భవనంలోకి తరలించారు. సోమవారం నుంచి పూర్తిస్థాయిలో నూతన భవనంలో దస్తావేజుల రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు జరుగుతాయని సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాసులు తెలిపారు.

ఆన్‌లైన్ యాప్ మాయాజాలం

● యువతి నగదు మాయం

సైదాపురం, ఫిబ్రవరి 10 : ఆన్‌లైన్‌లో వచ్చిన యాప్‌ను లింక్ చేయడంతో ఓ యువతి నగదు మాయమైన ఘటన మండల కేంద్రంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. స్థానిక రాపూరు క్రాస్ రోడ్డులో నివాసం ఉంటున్న పోలిరెడ్డి శ్రీనివాసులు కుమార్తె పోలిరెడ్డి లిఖిత బెంగళూరులోని ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తూ ఇంటి నుంచే విధులు నిర్వహిస్తోంది. పార్ట్ టైం జాబ్ చేయాలని తన మొబైల్ ఇన్‌స్టా యాప్‌లో వచ్చిన లింక్‌ను ఓపెన్ చేసి బ్యాంక్ ఖాతా వివరాలు నమోదు చేసింది. వెంటనే రూ.2.80లక్షల నగదు మాయమైంది. శివానీ అనే పేరు మీద నగదు బదిలీ కావడంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

16న జరిగే బంద్‌ను విజయవంతం చేయండి



సీపీఎం జిల్లా కార్యాలయంలో సమావేశమైన నేతలు

నెల్లూరు(వైద్యం), ఫిబ్రవరి 10 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే బంద్, పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్య వేదిక నేతలు పిలుపు నిచ్చారు. శనివారం సీపీ ఎం జిల్లా కార్యాలయంలో రైతు సంఘాల నేత మంగలి పుల్లయ్య అధ్యక్షతన సంయుక్త కిసాన్‌మోర్చా, కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నేత కటారి అజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్‌లకు అప్పగించేందుకు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందన్నారు. రాష్ట్రాలతో నిమిత్తం లేకుండా కేంద్రం విద్యుత్ సవరణ చట్టం తీసుకువచ్చి డిస్కమ్‌లను ప్రైవేట్ వారికి అప్పగిస్తుందని విమర్శించారు. నివాసగృహాలకు, వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు పెట్టే ఏర్పాట్లు చేస్తుందని దుయ్యబట్టారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య మాట్లాడుతూ కార్మికులు, ఉద్యోగుల శ్రమ కారుచౌకగా అందించేందుకు కేంద్రం 4 లేబర్ కోడ్‌లను ప్రవేశపెట్టిందన్నారు. వీటన్నిటిని వ్యతిరేకిస్తూ ఈ నెల 16న చేపట్టే ఆందోళనలకు అందరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నేత పెంచలనర్సయ్య, రైతు సంఘం నేతలు చంద్రరాజగోపాల్, షాన్‌వాజ్, పులిగండ్ల శ్రీరాములు, వెంకటకృష్ణయ్య, వ్యవసాయ సంఘం నేతలు పుల్లయ్య, వెంకటరాజు, రైతుకూలి సంఘం నేతలు సునీత, తదితరులు పాల్గొన్నారు.


ప్రమాణ స్వీకారం రిహార్సల్ చేసిన 'జొన్నవాడ' పాలక మండలి

ఉత్తర్వులు రాకనే ప్రమాణ స్వీకారం

బుచ్చిరెడ్డిపాళెం,ఫిబ్రవరి10: మండలంలోని జొన్నవాడ కామాక్షితాయి ఆలయంలో శనివారం కొత్త పాలకవర్గం రిహార్సల్ ప్రమాణ స్వీకారం చేసింది. సుమారు 11గంటలకు పలువురు అధికారపార్టీ నాయకులు జొన్నవాడకు చేరుకుని ఈవోతోసహా పాలక వర్గం చైర్మన్, 9మంది సభ్యులతో ఆలయంలోకి వెళ్లి స్వామి,అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం చైర్మన్ గదికి వచ్చారు. తలుపులు మూసి పూలమాలలు, శాలువాలతో సిద్ధమై మళ్లీ ఆలయంలోకి వెళ్లి అమ్మవారి ఎదుట ప్రమాణ స్వీకారం చేశారు, దీంతో అసలు ఉత్తర్వులు వచ్చాయా.. లేదా ? అనే అనుమానాలు భక్తుల్లో తలెత్తాయి. ఈ విషయమై ఏసీ శ్రీనివాసరావును వివరణ కోరగా ఆదేశాలు వచ్చాయని, తాను సెలవులో ఉన్నందున కోవూరు ఇన్‌స్పెక్టర్‌ను సంప్రదించాలని చెప్పానన్నారు. కోవూరు ఇన్‌స్పెక్టర్ చైతన్య వివరణ ఇస్తూ సోమవారం ఉత్తర్వులు ఇస్తామని, శనివారం మంచిరోజని ప్రమాణ స్వీకారం చేశారని చెప్పారు. ఈ నెల 17న అధికారికంగా ప్రమాణస్వీకారం చేస్తారని ఆయన వివరించారు.

అంబేడ్కర్‌కు అవమానం


ముళ్లకంపలో పడేసిన ఫ్లెక్సీ

వరికుంటపాడు, ఫిబ్రవరి 10: సభలు, సమావేశాల సమయంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేడ్కర్‌ను పొగడ్తలతో ముంచెత్తే అధికారులు ఆయపై ఏమాత్రం గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారు. అందుకు నిదర్శనమే స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులు వ్యవహరించిన తీరు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో తలపెట్టిన రాష్ట్ర స్థాయి సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు సంబంధించి కార్యాలయంలో ప్రత్యేక ఫ్లెక్సీని ఏర్పాటు చేసి సంతకాలు సేకరించారు. దీంతో ప్రతినిత్యం కార్యాలయంలో దర్శనమిస్తున్న ఆ ఫ్లెక్సీని చూసి ప్రతి ఒక్కరూ ఆయన భావాల గురించి చర్చించుకునేవారు. అయితే ఆ ఫ్లెక్సీని తొలగించిన అధికారులు భద్రపరచకుండా తమ గది వెనుక వైపు ముళ్లకంపలో పడేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఆ కార్యాలయంలో ఆ ఫ్లెక్సీని గమనించిన దళితులు, ప్రజలు అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పని ఒత్తిడితో స్పృహతప్పిన వీఆర్వో

పొదలకూరు, ఫిబ్రవరి 10 : పట్టణంలోని బిట్-2 సచివాలయం వీఆర్‌వోగా పనిచేస్తున్న ఉషా లావణ్య శనివారం తహసీల్దారు కార్యాలయంలోనే ఉన్నట్టుండి స్పృహ తప్పి కిందపడి పోయింది. దీంతో రెవెన్యూ సిబ్బంది హుటాహుటిన ఆమెను స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. సీహెచ్‌సీ డాక్టర్ పద్మావతి ఆమెకు వైద్య చికిత్సలు అందించారు. ఉదయం నుంచి పని వత్తిడి వల్లే వీఆర్వో ఉషాలావణ్య స్పృహ తప్పి పడిపోయినట్లు వారు వెల్లడించారు.

ఓట్ల కోసమేనా...?

● సెలవు దినాల్లోనూ జగనన్న కాలనీలకు రిజిస్ట్రేషన్లు


ఉదయగిరి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపడుతున్న రెవెన్యూ, పంచాయతీ, సచివాలయ సిబ్బంది

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 10: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండడంతో అధికార పార్టీ ఓట్ల కోసం పడరాని పాట్లు పడుతోంది. జగనన్న కాలనీల్లో నిర్మించిన ఇళ్లకు సెలవు దినాలైన శని, ఆదివారాల్లో సైతం రిజిస్ట్రేషన్లు చేయించాలంటూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. దీంతో శనివారం రెవెన్యూ, పంచా యతీ, సచివాలయ సిబ్బంది ఉదయగిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టారు. రిజిస్ట్రేషన్ శాఖలో అమలైన నూతన విధానం 2.0తో ఆ శాఖాధికారులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు జగనన్న కాలనీల్లోని ఇళ్లకు రిజిస్ట్రేషన్ వ్యవహారం తలనొప్పిగా మారింది. రిజిస్ట్రేషన్ చేయడానికి సచివాలయ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం, వారి అనుమానాలు నివృత్తి చేయడంలోనూ బిజీగా ఉండి పోయారు. అయితే ఈ రిజిస్ట్రేషన్ల ప్రక్రియతో అధికారులు, సిబ్బందికి తలబొప్పి కడుతోంది. సర్వర్ సతాయిస్తుండడంతో ఒక్కో లబ్ధిదారునికి రిజిస్ట్రేషన్ చేయడానికి గంట సమయం పడుతోం దని, రాత్రి 9 గంటల వరకు పనిచేయాల్సిన పరిస్థితి నెలకొందని బహిరంగ విమర్శలు చేస్తున్నారు. మరోవైపు లబ్ధిదారులు పనులు మానుకొని రిజిస్ట్రేషన్ కార్యాల యం, సచివాలయాల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వ్యక్తి మృతిపై కేసు నమోదు

నెల్లూరు(క్రైం), ఫిబ్రవరి 10: కొత్తూరు సుజాతమ్మ కాలనీలోని ఓ రేకుల ఇంట్లో వ్యక్తి మృతి చెంది ఉండడంపై శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. సుజాతమ్మ కాలనీలోని వల్లేటి అభిరామ్‌కు చెందిన రేకుల ఇంట్లో ఇండ్ల నాగభూషణం అనే వ్యక్తి ఆరు నెలలుగా అద్దెకు ఉంటున్నారు. అతను ఇంట్లో మృతి చెంది ఉన్నాడని స్థానిక వీఆర్‌వో వెంకటరమణయ్యకు స్థానికులు శుక్రవారం రాత్రి సమాచారం ఇచ్చారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న వీఆర్‌ఓ అతని ఆచూకి తెలుసుకునేందుకు ప్రయత్నించినా ప్రయోజనం లేకపోయింది. దీంతో శనివారం వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బియ్యం పంపిణీతోనే సరి!

● పేదలకు అందని కందిపప్పు, పంచదార


లబ్ధిదారులకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్న ఎండీయూ వాహనం(ఫైల్)

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 10: రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం బియ్యం పంపిణీతోనే సరిపెడుతోంది. ఫిబ్రవరి మాసంలో కందిపప్పు, పంచదార పంపిణీ చేయకపోవడంతో కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని నెలలుగా కంది పప్పులో కోత విధిస్తూ వస్తున్న ప్రభుత్వం ఈసారి పంచదార పంపిణీకి సైతం కోత పెట్టింది. రాయితీపై కిలో రూ.67, చక్కెర రూ.17ల చొప్పున పంపిణీ చేయాల్సి ఉండగా చౌక దుకాణాల్లో నిల్వ ఉండడం లేదు. బహిరంగ మార్కెట్‌లో కిలో కందిపప్పు రూ.160, పంచదార రూ.45లు ఉంది. దీంతో పేద ప్రజలు కొనుగోలు చేయలేని పరిస్థితి. గత ప్రభుత్వంలో తొమ్మిది రకాల సరుకులు పంపిణీ చేసేవారని, ప్రస్తుత ప్రభుత్వం బియ్యం పంపిణీ తోనే సరిపెడుతోందని కార్డుదారులు తెలుపుతున్నారు. ఉదయగిరి సివిల్ సప్లయ్ గోదా ము పరిధిలో సీతారామపురం, వరికుంటపాడు, ఉదయగిరి, మర్రిపాడు మండలాల్లో 38 వేల కార్డులు ఉన్నాయి. అయితే ఫిబ్రవరి మాసానికి సంబంధించి కందిపప్పు అసలు సరఫరా కాలేదని, పంచదార ఆలస్యంగా సరఫరా కావడంతో కొంత మంది కార్డుదారులకు పంపిణీ చేయలేదని సివిల్ సప్లయ్ అధికారులు తెలుపుతున్నారు.

ట్రాఫిక్ చక్రబంధంలో ఆత్మకూరు

పార్కింగ్ స్థలాలు లేక వాహనదారుల అవస్థలు

ఆత్మకూరు, ఫిబ్రవరి 10: ట్రాఫిక్ చక్రబంధంలో ఆత్మకూరు పట్టణం చిక్కుకుంది. వాహనదారులు, పాద చారులు పలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో సమస్య మరింత జఠిలమవుతోంది. దుకాణాలు, హోటళ్ల ఎదురుగా వాహనాలు నిలుపుకునేందుకు స్థలం లేకపోవడం ఇందుకు ప్రధాన కారణం. రోడ్డుపైనే ద్విచక్ర వాహనాలు, ఆటోలు నిలుపుతున్నారు. ట్రాఫిక్‌ను నియంత్రించడానికి పోలీసు సిబ్బంది కొరతతో నియంత్రణ కష్టమవుతోంది. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, జీపులు, తోపుడు బండ్లు రహదారిపైనే ఉంచుతుండడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.



సోమశిల రోడ్డు సెంటర్‌లో స్తంభించిన ట్రాఫిక్

విస్తరణకు నోచుకోని రహదారి

ఆత్మకూరు పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ నుంచి సోమశిల రోడ్డు సెంటర్ వరకు నాలుగురోడ్ల నిర్మాణం ప్రశ్నార్థకంగా మారింది. ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ నుంచి సోమశిలరోడ్డు సెంటర్ వరకు ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ స్తంభించిపోతుంది. సోమశిలరోడ్డు సెంటర్ నుంచి మున్సిపల్ బస్టాండ్ వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణాలకు ఎదురుగా కొనుగోలుదారులు వాహనాలు నిలుపుతుండడంతో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంది. రహదారి పైనే ద్విచక్ర వాహనాలు నిలపడం వలన కాలినడకన వెళ్ళే పాదచారులు సైతం ఇబ్బందులు పడుతున్నారు.

పోలీసుస్టేషన్ ఆవరణే పార్కింగ్

కొండారెడ్డి హాస్పిటల్ సెంటర్‌లోని దుకాణాలకు, హోటళ్ళకు వచ్చేవారు తమ వాహనాలను దుకాణాల ఎదుట నిలుపుతున్నారు. అక్కడా చోటు చాలక పోవడంతో ఏకంగా పోలీసుస్టేషన్ ఆవరణలోనే పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి : సీఐ

పట్టణంలో పార్కింగ్ స్థలం లేకపోవడంతో పాటు ద్విచక్ర వాహనాలు, ఆటోల వలన ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ నియంత్రణపై దృష్టిసారిస్తున్నామని సీఐ జి వేణు పేర్కొన్నారు. ఎస్ఐలు, పోలీసు సిబ్బంది ప్రత్యేక వాహనంలో తిరుగుతూ రహదారిపై వాహనాలు నిలపకుండా చూస్తున్నారు. కానిస్టేబుళ్ళు, హోంగార్డులను ఏర్పాటుచేసి ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నాం. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రజలు, ద్విచక్ర వాహనదారులు సహకరించాలి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

ప్రశాంతంగా నవోదయ పరీక్ష



పరీక్ష గదుల వివరాలను చూసుకుంటున్న విద్యార్థులు

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 10: స్థానిక ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన నవోదయ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 9వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన ఈ పరీక్షకు 282 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 161 మంది హాజరయ్యారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్‌గా బాల కేశవులు, అబ్జర్వర్‌గా రవికృష్ణ వ్యవహరించారు.

ఘనంగా గంధ మహోత్సవం

అనంతసాగరం, ఫిబ్రవరి 10: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఉన్న హజరత్ యూసుఫ్ అలిషా ఖాదరీ గంధ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యుత్ దీపాలతో దర్గాను సుందరంగా అలంకరించారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాత్రి ఖవ్వాలి కార్యక్రమం నిర్వహించారు. దర్గాలో అన్నదానం ఏర్పాటుచేశారు. సయ్యద్ షాహాజి అలిషాఖాదరి పర్యవేక్షణలో వేడుకలు ఘనంగా జరిగాయి.

ఏపీటీఎఫ్ కార్యాలయానికి కంప్యూటర్ వితరణ



కంప్యూటర్ వితరణ చేస్తున్న అంకిరెడ్డి

వింజమూరు, ఫిబ్రవరి 10 : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ వింజమూరు ప్రాంతీయ కార్యాలయానికి స్థానికుడు అయిన దాదిబత్తిన అంకిరెడ్డి కంప్యూటర్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా వింజమూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి పి కొండారెడ్డి అంకిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఆర్‌జేసీ జూనియర్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ బొందల బలరామిరెడ్డి, జిల్లా కౌన్సిలర్ మల్లికార్జున, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి నారాయణ దర్శపురి, ఎం శ్రీనివాసులురెడ్డి, ప్రసాద్, పోరుసు రామయ్య, అధ్యక్షులు మోహన్‌రెడ్డి, బసిరెడ్డి, చిన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

రహదారి పనుల ప్రారంభం

ఏఎస్ పేట, ఫిబ్రవరి 10: సంగం-కలిగిరి రహదారి పునరుద్ధరణ పనులను శనివారం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఏఎస్ పేట మండలం అక్బరాబాదు గ్రామం వద్ద ప్రారంభించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి వైసీపీ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, మేకపాటి అభినవ్‌రెడ్డి, రెండు నియోజకవర్గాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

ఉదయగిరి, ఫిబ్రవరి 10: స్థానిక ఎస్టీ కాలనీలో టీడీపీ కార్యకర్త జానకం బుజ్జమ్మ మృతిచెందడంతో టీడీపీ నాయకులు, కాకర్ల ట్రస్టు అధినేత కాకర్ల సురేష్, మాజీ ఏఎంసీ చైర్మన్, మన ఫౌండేషన్ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డిలు తమ ప్రతినిధులచే మట్టిఖర్చులకు ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు కిరణ్, జల్సాయాదవ్, హరీష్, టీడీపీ నాయకులు పావులూరి అక్కమ్మ, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు : ఈఎస్



మాట్లాడుతున్న ఈఎస్ నాగమల్లేశ్వరరెడ్డి

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 10: త్వరలో జరగనున్న ఎన్నికల దృష్ట్యా రిటైల్, ఔట్‌లెట్ మద్యం దుకాణాల్లో విధులు నిర్వహించే సూపర్‌వైజర్లు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె నాగమల్లేశ్వరరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక స్త్రీశక్తి భవనంలో ఉదయగిరి సర్కిల్ పరిధిలోని సీతారామపురం, ఉదయ గిరి, వరికుంటపాడు, మర్రిపాడు, దుత్త లూరు మండలాల్లో మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న సూపర్‌వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది ఎలాంటి రాజకీయ వత్తిళ్లకు, ప్రలోభాలకు గురి కావద్దన్నారు. ప్రతి వ్యక్తికి మూడు సీసాల మద్యం మాత్రమే విక్రయించాలన్నారు. దుకాణాల్లో రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తరువాత సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. దుకాణాల్లో సిబ్బంది ఎలాంటి అవకతవకలకు పాల్పడినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ వీరాంజనేయులు, ఎస్ఐ పీర్‌హుస్సేన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు భరోసా కల్పించేందుకే శంఖారావం : బొల్లినేని

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 10: రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకే టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూరించిన శంఖారావం అని మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావం పేరుతో పర్యటించి జగన్‌రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలను ప్రజలకు తెలియచేస్తారన్నారు. వైసీపీ పాలనలో నిరుద్యోగ సమస్య అధికమై యువత ఇబ్బందులు పడుతున్నారన్నారు. అన్నిరకాల ధరలు పెరిగిపోవడంతో పేదల జీవనం దుర్భరంగా మారిందన్నారు. మాజీ సీఎం చంద్రబాబు అరెస్టుతో యువగళం పాదయాత్ర ఉత్తరాంధ్రలో కొనసాగించేందుకు ఇబ్బందులు తలెత్తాయన్నారు. శంఖారావం ద్వారా కార్యకర్తలు, ప్రజలకు లోకేష్ మరింత చేరువకానున్నారని ఆయన తెలిపారు.

భౌతిక దాడులకు పాల్పడితే ఊరుకోం : బీజేపీ



సమావేశంలో మాట్లాడుతున్న బుజ్జిరెడ్డి

ఉదయగిరి రూరల్, ఫిబ్రవరి 10: బీజేపీ నాయకులు, కార్యకర్తలపై వైసీపీ నాయకులు భౌతిక దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని, తగిన బుద్ధి చెబుతామని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుజ్జిరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఇటీవల సీతారామ పురం మండలం బసినేనిపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ బీజేపీ నాయకుడు ముడమాల రమేష్‌రెడ్డి అనర్హులకు సంక్షేమ పథకాలు అందించడం ఏమిటని అధికారులను ప్రశ్నించారన్నారు. దీనిపై ఆ మండల వైసీపీ కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి రమేష్‌రెడ్డికి ఫోన్‌చేసి అసభ్యకర పదజాలంతో దుర్భాషలాడడం దారుణమన్నారు. అలాగే అతని అనుచరులు ప్రధాని నరేంద్రమోదీ ఫోటోలు, బీజేపీ క్యాలెండర్లు, కరపత్రాలను తగలబెట్టడం పిరికిపంద చర్య అన్నారు. అధికారం ఉందనే అహంకారంతో వైసీపీ నాయకులు రెచ్చిపోతున్నారని, అధికారం కోల్పోయే సమయం దగ్గరలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆవుల రోశయ్యాయాదవ్, సయ్యద్ షాబ్‌జాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను కలిసిన బండారు

వింజమూరు, ఫిబ్రవరి 10 : జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను మంగళగిరిలోని పార్టీ కార్యాల యంలో వింజమూరు మండల జనసేన అధ్యక్షుడు బండారు సత్యనారాయణ మంగళవారం ఉదయగిరి నియోజకవర్గ సీని యర్ నాయకుడు కాశిరెడ్డి ఆధ్వ ర్యంలో మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించుకున్నారు. ముఖ్యంగా సాగునీరు లేక ప్రజలు వలసలు వెళుతున్నారని తెలిపారు. టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉదయగిరిపై ప్రత్యేక దృష్టి సాధిస్తామని పవన్‌కల్యాణ్ తెలిపారు. అదేవిధంగా టీడీపీ, జనసేన పొత్తులో భాగంగా ఎవరికి టికెట్ వచ్చినా శక్తివంచన లేకుండా విజయానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని బుక్‌లెట్ రూపంలో పవన్‌కల్యాణ్‌కు చూపించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి అల్లూరు రవీంద్ర, సీతారాంపురం అధ్యక్షుడు శ్రీనివాసులు, ఉదయగిరి కన్వీనర్ సురేందర్‌రెడ్డి, వెలుగోటి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా మార్కెట్ వీధి



కుళ్లిన కూరగాయలు రోడ్డుపై పోసిన వ్యాపారులు

ఉదయగిరి, ఫిబ్రవరి 10: పట్టణంలోని కూరగాయల మార్కెట్ వీధి దుర్గంధం వెదజల్లుతోంది. మార్కెట్‌లో కుళ్లిన కూరగాయలు, వ్యర్థాలను వ్యాపారులు వీధిలో పడేస్తున్నారు. దీంతో దుర్వాసన వెదజల్లుతుండడంతో చుట్టుపక్కల నివాసాల వారు అసౌకర్యానికి లోనవుతున్నారు. అధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

నిర్వహణ లోపంతో తాగునీటి పథకాల నిర్వీర్యం

- **కోటి రూపాయల ప్రజాధనం నిరుపయోగం**

సీతారామపురం, ఫిబ్రవరి 10: మండలంలోని ప్రజలకు సురక్షిత తాగునీరు అందించటానికి ఏర్పాటుచేసిన తాగునీటి పథకాలు నిర్వహణ లోపంతో నిరుపయోగంగా మారాయి. గత తెలుగుదేశం ప్రభుత్వం సురక్షితమైన తాగునీటిని ప్రజలకు అందించడానికి ఎన్టీఆర్ సుజల పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలుచేసింది. ఈ పథకంలో భాగంగా జిల్లాలో వెనుకబడిన మెట్ట ప్రాంతమైన సీతారామపురం మండలానికి దాదాపు కోటి రూపాయలకు పైగా వెచ్చించి రంగనాయుడుపల్లి వద్ద వాటర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేశారు. నీటి కోసం ఈప్రాంతంలో నాలుగు బోర్లు వేశారు. 30వేల లీటర్ల సామర్థ్యం ఉన్న వాటర్‌ట్యాంక్ నిర్మించారు. రంగనాయుడుపల్లి నుండి మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు నీటి సరఫరా చేసేందుకు మినీ స్టోరేజ్ ట్యాంక్‌లను కూడా ఏర్పాటుచేసి రెండు రూపాయలకు 20 లీటర్ల శుద్ధ జలం సరఫరాకు శ్రీకారం చుట్టారు. దీంతో పేదలందరికీ ఎంతో ప్రయోజనం కలుగుతుందనుకున్నారు. కానీ పనులు చివరి దశలో ఉండగా 2019వ సంవత్సరంలో సార్వత్రిక ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారడం వలన ఈ పథకం ఆగిపోయింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులకు నిధులు సమకూర్చకపోవడం, చేసిన పనులకు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో కోటి రూపాయలు పైగా ప్రజాధనం నిరుపయోగం అయింది. సీతారామపురం మండలంలో అధిక శాతం నీటిఎద్దడి ఉండటం, నీరు లభించే కొన్ని ప్రాంతాల్లో ఫ్లోరైడ్ వాటర్ ఉండడంతో ప్రజల తాగునీటి అవసరాలు తీర్చలేకపోవడంతో మండల ప్రజలు ప్రైవేట్ వ్యక్తులు నడిపించే వాటర్ ప్లాంట్‌లపై ఆధారపడవలసి వస్తోంది. వేసవి కాలం వస్తుందంటే మండల ప్రజల తాగునీటి కష్టాలు అధికమవుతున్నాయి. సుజల పథకానికి నిధులు సమాకూర్చి ప్రజలకు మంచి నీరు అందిస్తే గత టీడీపీ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అధికార వైసీపీ ప్రజలకు మంచి చేసే ఈ పథకాన్ని నీరుగార్చిందని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ ప్రాంత నీటి కష్టాలు తీరుస్తుందేమోనని ప్రజలు ఆశాభావాన్ని వ్యక్తపరుస్తున్నారు.



రంగనాయుడుపల్లి వద్ద నిరుపయోగంగా ఉన్న వాటర్ స్టోరేజ్ ట్యాంకు



సీతారామపురం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరుపయోగంగా ఉన్న మినీ స్టోరేజ్ ట్యాంకు

మాలకొండ డీసీకి ఘన సన్మానం

వలేటివారిపాలెం, ఫిబ్రవరి 10: మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఏసీగా పనిచేస్తున్న కేబీ శ్రీనివాసరావుకు డిప్యూటీ కమిషనర్(డీసీ)గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా శనివారం ఆయన్ను పలువురు ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ తనకు పదోన్నతి లభించినా మాలకొండలోనే నియమించినట్లు తెలిపారు. ఇక్కడే బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఇంటూరి భారతి, పరిటాల వీరాస్వామి, ఇంటూరి హరిబాబు, అనుమోల వెంకటేశ్వర్లు, అనుమోల వెంకటస్వామి, కండ్లగుంట మాలకొండయ్య పాల్గొన్నారు.

- **నృసింహుడి సేవలో వంకి పెంచలయ్య**

మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహస్వామిని శనివారం తిరుపతి జిల్లా గూడూరు ఆదిశంకర్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వంకి పెంచలయ్య యాదవ్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు, గర్భగుడిలో ప్రధాన ఉప అర్చకులు గౌరీశంకర్ అష్టోత్తర పూజలు చేశారు. అనంతరం శాలువా, పూలమాలతో సత్కరించారు. అనంతరం స్వామివారి ప్రసాదం స్వీకరించారు. ఆయన వెంట ఆలయ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

- **స్వామివారి ఆదాయం రూ. 6,45,196**

లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తుల నుంచి రూ. 6,45,196 ఆదాయం లభించినట్లు ఆలయ డీసీ కే.బీ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. అష్టోత్తరం టికెట్‌ల ద్వారా రూ. 5,300, కుంకుమార్చన ద్వారా రూ. 20,840, వివాహాల ద్వారా రూ. 1000, తలనీలాల ద్వారా రూ. 23,925, వాహనపూజల ద్వారా రూ. 2,760, ప్రత్యేకదర్శనం ద్వారా రూ. 1,60,500, స్థలపురాణం పుస్తకాల విక్రయం ద్వారా రూ. 1,440, రూము అద్దెల ద్వారా రూ. 22,200, కవర్ల ద్వారా రూ. 4,200, లడ్డూ ప్రసాదం ద్వారా రూ. 1,64,430, అన్నదానం ద్వారా రూ. 2,24,501, విరాళాల ద్వారా రూ. 14,100 ఆదాయం ఆయన వివరించారు.



మాలకొండలో డీపీ శ్రీనివాసరావును సన్మానిస్తున్న జడ్పీటీసీ దంపతులు



స్వామివారి దర్శనానంతరం ఆలయం వెలుపలికి వస్తున్న వంకి పెంచలయ్య

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

అద్దంకి : ఆగి ఉన్న లారీని వెనుకనుంచి కారు ఢీకొనడంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇస్కా శ్రావణ్‌కుమార్ రెడ్డి (33) అక్కడకక్కడే మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. నెల్లూరు జిల్లా జలదంకికి చెందిన శ్రావణ్‌కుమార్‌రెడ్డి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ హైదరాబాద్‌లో ఉంటున్నాడు. ఆయన అవివాహితుడు. స్వగ్రామంలో ఉన్న తల్లి సుశీలను తీసుకువెళ్లేందుకు జలదంకికి కారులో వెళ్తున్నాడు. ఈక్రమంలో శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత 2 గంటల సమయంలో బాపట్ల జిల్లా శింగరకొండ, అద్దంకి మధ్య నామ్ రోడ్డు మార్జిన్‌లో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈప్రమాదంలో కారు బెలూన్‌లు ఓపెన్ అయినా శ్రావణ్‌కుమార్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. పొగమంచు దట్టంగా ఉండటం, ఆగిఉన్న లారీ సిగ్నల్ లైట్లు వేయకపోవడంతో ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. తల్లి సుశీల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

జగన్ అరాచకాలపై లోకేష్ శంఖారావం

కావలి, ఫిబ్రవరి10: జగన్‌రెడ్డి అరాచకాలపై యువనేత నారాలోకేష్ ప్ర కటించిన యుద్ధానికి నాందే శంఖారావమని కావలి టీడీపీ ఇన్‌చార్జి కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. ముసునూరులోని ఆయన నివాసంలో శనివారం సా యంత్రం విలేకరులతో మాట్లాడారు. శంఖారావంలో జగన్‌రెడ్డి అరాచకాలు, దౌర్జన్యాలను ప్రజలకు తెలియచేస్తూ వారికి లోకేష్ భరోసా ఇవ్వను న్నారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా కార్యకర్తలు నారా లోకేష్‌తో నేరుగా తమ అభిప్రాయం పంచుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. సమావేశంలో నాయకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, పమిడి రవికుమార్ చౌదరి, మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతి బాబూరావ పాల్గొన్నారు.

- **కావ్యను కలిసిన మత్స్యకారులు**

బోగోలు మండలం చెన్నారాయునిపాలెం, తాటిచెట్లపాలెం,కొత్తూరు, పాత పాలెం, యల్లాయపాలెంకు చెందిన మత్స్యకారులు, మత్స్యకార సంఘ నాయ కులు ముసునూరులోని ఆయన నివాసంలో క్రిష్ణారెడ్డిని కలిసి మద్దతు తెలి పారు. ఇటీవల కావలి ఎమ్మెల్యేకు తాటిచెట్లపాలెంలో ఎదురైన చేదు అనుభ వాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

- **వైసీపీ నేతల చేరిక**

కావలి మాజీ కౌన్సిలర్ షేక్ షాహిరాబేగం, ఆమె భర్త ఖమర్‌బాబు శనివారం టీడీపీలో చేరారు. వారికి క్రిష్ణారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానిం చారు. మరికొందరు నాయకులు టీడీపీలో చేరారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయండి : ఎంపీపీ

కొండాపురం, ఫిబ్రవరి10: ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేయాలని ఎంపీపీ బొడ్డు అనూరాధ అధికారులను కోరారు. శనివారం ఆమె అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో సుజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మూడునెలల్లో జరిగిన అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. గుడవళ్లూరు సర్పంచి బీ.మాచెర్ల మాట్లాడుతూ జలజీవన్ పథకానికి పంచాయతీబోరును జతచేయడంతో అందరికీ నీరందడంలేదని చెప్పగా, ఉప్పలూరు సర్పంచి కొండలరావు తమ గ్రామంలో జలజీవన్ మిషన్ పనులు పూర్తయినా 40 శాతం మందికి కూడా నీరందడంలేదని తెలిపారు. ఈ పథకానికి సంబంధించి తమ గ్రామాల్లో విచారణ చేయాలని కోరారు. కార్యక్రమంలో డీటీ కోటేశ్వరరావు, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు, ఎంఈవో-2 ఆనందరావు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం యువకుడికి డాక్టరేట్



శ్రీనాథ్‌ను సన్మానిస్తున్న సాఫ్ట్‌వేర్ సంస్థ ప్రతినిధులు

వలేటివారిపాలెం : గ్రామానికి చెందిన యువకుడు నలగట్ల శ్రీనాథ్‌కు డాక్టరేట్ లభించింది. శ్రీనాథ్ సాఫ్ట్‌వేర్, పార్మా రంగంలో ఐదేళ్ల విశేష సేవలు అందించినందుకు అమెరికా సంస్థ ప్రముఖ యూనివర్సిటీ హోప్‌థియోలాజికల్ ఆధ్వర్యంలో డాక్టరేట్ ఇచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని చిక్కడపల్లి త్యాగరాజు గాన సభలో యూనివర్సిటీ ఈ డాక్టరేట్‌ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుల భరణం కృష్ణమోహన్, హైకోర్టు రిటైర్డు జడ్జి వేణుగోపాలాచారి తదితరులు పాల్గొన్నారు.

బీసీలపై మహీధర్‌రెడ్డిది కపట ప్రేమ : మిరియం

ఉలవపాడు : రామాయపట్నం పోర్టు నిర్వాసితులను అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్న ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి బీసీలపై ఉన్నది కపటప్రేమేనని బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అవకాశం కల్పిస్తే ఓర్వలేని ఎమ్మెల్యే పోర్టు నిర్వాసిత బాధితులను అడ్డుపెట్టుకొని కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని దుయ్యపట్టారు. నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలిపినప్పుడు దీక్ష చేయని ఎమ్మెల్యే కందుకూరును వైసీపీ బీసీలకు కేటాయించేసరికి పోర్టు నిర్వాసితులు గుర్తొచ్చి తాను నిరాహార దీక్షకు దిగుతానని చెప్పడం కుటిల రాజకీయలకు నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే దీక్ష చేపట్టిన మరుక్షణం తాను కూడా నిరాహార దీక్ష చేపడతానని శ్రీనివాసులు పేర్కొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి



వరిపైరును పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి అబ్రహం లింకన్ తదితరులు

లింగసముద్రం : వరిపైరులో తెగుళ్ల నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి అబ్రహం లింకన్ చెప్పారు.శనివారం ఆయన మండలంలోని మొగిలిచెర్లలో వరిపైరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మలిరెడ్డి చిన చెన్నయ్య పొలంలోని వరిపైరును పరిశీలించి, సూపర్ చెక్ చేశారు తెగుళ్లను గుర్తించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు టీ దీప, పలువురు రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో జాబ్‌మేళా



మాట్లాడుతున్న మహీధర్‌రెడ్డి

కందుకూరు, ఫిబ్రవరి 10: పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం జాబ్‌మేళా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మహీధరరెడ్డి మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులకు సైతం మంచి ఉద్యోగావకాశాలు ఉన్నాయని తెలిపారు. త్వరలో రామాయపట్నం పోర్టు ప్రాంతంలో ప్రారంభంకానున్న ఇండోసోల్ సోలార్ పవర్ మాడ్యులర్స్ కంపెనీలో పదివేల మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే 750 మందిని ఎంపిక చేసుకుని ట్రైనింగ్ ప్రారంభించనున్నట్లు కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారని ఎమ్మెల్యే వివరించారు.

కోడికత్తి శ్రీనుపై దాడి జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత !



నిరసన తెలుపుతున్న దళితులు

అల్లూరు, ఫిబ్రవరి 10 : కోడికత్తి శ్రీనుపై ఏదైనా దాడి జరిగితే పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లి అన్నారు. శనివారం అల్లూరులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి, విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోడికత్తి శ్రీనుపై ఏ క్షణమైనా దాడి జరిగే అవకాశాలున్నాయన్నారు. దళితుల ద్వారానే అతడిని హత్య చేసేందుకు ప్రభుత్వం వెనుకాడదనే అనుమానం తమకు కలుగుతోందన్నారు. శ్రీనుకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు.

సర్వర్ పని చేయక అవస్థలు



సచివాలయంలో వేచి ఉన్న లబ్ధిదారులు

చిట్రగుంట, ఫిబ్రవరి 10: బోగోలు మండలం విశ్వనాథరావుపేటలో పేదలందరికి ఇళ్ల రిజిస్ట్రేషన్లకు శనివారం సర్వర్ పనిచేయక లబ్ధిదారులు, సచివాలయ సిబ్బంది అవస్థలు పడ్డారు. పంచాయతీలో 210 మంది లబ్ధిదారులు ఉన్నారు. వారిలో పదిమంది అనర్హులు, 195 మందికి నాలుగు రోజులుగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నా 90 మందికి మాత్రమే పూర్తి చేశారు. తండ్రి, భర్త పేర్లలో తప్పులు ఉండటంతో రెండు, మృతి చెందిన లబ్ధిదారులు ఇద్దరు, ఫింగర్ ప్రింట్ రాక ఒకటి పెండింగ్‌లో ఉన్నాయని కార్యదర్శులు మహబూబ్ బాషా, చైతన్య తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. సర్వర్ సక్రమంగా పనిచేయక పోవడంతో లబ్ధిదారులు సచివాలయాల చుట్టూ తిరగలేకపోతున్నారు.

మెట్ట రైతు కష్టాలు తీరేనా ?

- **సాగునీటికి కష్టాలు పడుతున్న వైనం**
- **ఒక్క తడికి రూ.10వేల ఖర్చు**


కొండాపురం, ఫిబ్రవరి10: మండలంలోని రైతులు సాగు చేసిన మెట్టపైర్లను బతికించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేల అడుగుల దూరం నుంచి నీటిని తరలించి పంటలను కాపాడుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో పంటలు సాగుచేసిన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

- **మిరప, పొగాకు రైతులకు తప్పని కష్టాలు**

మండల పరిధిలోని సాయిపేట, నేకునాంపేట, రేణమాల, గుడవళ్లూరు, కొమ్మి, సత్యవోలు, పార్లపల్లి, శెట్టిపాలెం, గొట్టిగుండాల తదితర గ్రామాల్లో మిరప, పొగాకు పంటలను సాగు చేశారు. వర్షాభావం కారణంగా పొగాకు పంటకు ఒక్క తడి వేస్తే సరిపోతున్నా ఈ ఒక్క తడిని వేయాలంటే ఎకరానికి రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు ఖర్చవుతుందని రైతులు అంటున్నారు. వేల అడుగుల దూరం నుంచి రెండు చోట్ల ఇంజన్‌లు ఏర్పాటుచేసి టార్పాలిన్ పట్టలు పరచి రెండు రోజుల పాటు నీరు వేయాల్సి వస్తున్నది. అలాగే మిరప సాగుచేసిన రైతులు నాలుగయిదు తడులు నీరు వేయాల్సి వస్తుంది. ఒక్క తడికి రూ. 10 వేలు ఖర్చవుతుండగా 5 తడులు వేయాలంటే రూ. 50 వేలు ఖర్చవుతుంది. ఈ క్రమంలో పెట్టుబడులు అధికమవుతుండగా గిట్టుబాటు ధర దక్కకపోతే నష్టపోవాల్సి వస్తుందని రైతులు అంటున్నారు.



ప్లాస్టిక్ పైపులతో నీటిని తరలిస్తున్న రైతులు



సాగులో ఉన్న మిరప

నీటి తడులకే ఎక్కువ ఖర్చు



కౌలుకు తీసుకొని రెండెకరాల మిరప సాగుచేశా. నీరు అందుబాటులో లేకపోవడంతో దూరం నుంచి నీరు తరలించాల్సి వస్తుంది. ఎకరానికి నీటి తడికి రూ. 10 వేలు ఖర్చవుతుంది. రాళ్లపాడు రిజర్వాయరు నుంచి కాలువకు నీరు విడుదల చేసినట్లయితే ఎకరానికి రూ.1000 ఖర్చవుతుంది. **- మక్కెన రమణయ్య, వెల్లటూరివారిపాలెం**

ప్రతిపాదనలకే పరిమితమైన అగ్నిమాపక కేంద్రం

● బుగ్గిపాలవుతున్న ఆస్తులు

వెంకటాచలం, ఫిబ్రవరి 10: మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడంతో ప్రమాదాలు సంభవించినపుడు ఆస్తులు బుగ్గిపాలవుతున్నాయని, కేంద్రం ఏర్పాటు ప్రతిపాదనలకే పరిమితమైందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంకటాచలం మండలం విస్తీర్ణం రీత్యా పెద్దది. కొన్ని గ్రామాలు మండల కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. అయితే మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడంతో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు వాహనాలు నెల్లూరు నుండి రావాల్సి ఉంది. వాహనాలు వచ్చేలోగా గంటకు పైగా సమయం పడుతుంది. ఈలోగా ఆస్తులు బుగ్గిపాలవుతున్నాయి. గతంలో మండలంలో పలు దఫాలు అగ్ని ప్రమాదాలు జరిగి పెద్ద ఎత్తున ఆస్తినష్టం సంభవించిన సందర్భాలు ఉన్నాయి. గతంలో తిరుమలమ్మపాళెం పంచాయతీ గాజులపల్లి కోనేరు గ్రామంలో పశువుల పాకకు నిప్పంటుకుని ఏకంగా 40 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. అదే విధంగా 10 ఎకరాల గడ్డివామి దగ్ధమైంది. అలాగే కసుపూరు, కసుమూరు, కంటేపల్లి, అనికేపల్లి గ్రామాల్లో అగ్ని ప్రమాదం వల్ల ఆస్తినష్టాలు జరిగాయి. ఇదే తరహాలో తరచుగా అగ్నిప్రమాదాలు జరగడం వల్ల ఆస్తి నష్టాలు జరుగుతూనే ఉన్నాయి. అగ్ని ప్రమాదాల నివారణకు మండలంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజలు చేసిన విజ్ఞప్తితో గత టీడీపీ ప్రభుత్వంలో అప్పటి మంత్రి సోమిరెడ్డి కేంద్రం ఏర్పాటుకు ఐదేళ్ల కిందటే సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈమేరకు అధికారులు మండలంలో పర్యటించి సర్వేపల్లి గ్రామంలో కేంద్రం ఏర్పాటుచేస్తే అన్ని గ్రామాలకు అగ్నిమాపక వాహన సేవలు సకాలంలో అందుతాయని అభిప్రాయ పడ్డారు. ఆమేరకు సర్వేపల్లి గ్రామం వద్ద ఒక స్థలాన్ని ఎంపిక చేశారు. అయితే అప్పుడు ఎన్నికల కోడ్ వచ్చేయడంతో కేంద్రం ఏర్పాటు జరగలేదు. ఆనాటి నుండి నేటి వరకు కేంద్రం ఏర్పాటు ఊసేలేదు. దీంతో అగ్ని ప్రమాద బాధితులకు అగచాట్లు మాత్రం తప్పడం లేదు.

రాబోయే టీడీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేయిస్తాం



గత టీడీపీ హయాంలో ప్రజల విజ్ఞప్తి మేరకు అప్పటి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మండలంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు ఎంతో కృషిచేశారు. సర్వేపల్లి వద్ద స్థలం కూడా ఎంపిక చేశారు. ఈలోపు ఎన్నికల కోడ్ రావడంతో సాధ్యం కాలేదు. మరో మూడు నెలల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. రాగానే సోమిరెడ్డి ద్వారా అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుచేయిస్తాం.

- గుమ్మడి రాజాయాదవ్, టీడీపీ మండలాధ్యక్షుడు - వెంకటాచలం మండలం

నేడు కన్యకాపరమేశ్వరి అగ్నిప్రవేశ మహోత్సవం

నెల్లూరు(సాంస్కృతికం): నగరంలోని స్టోన్‌హౌస్‌పేట వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం అమ్మవారి అగ్నిప్రవేశ మహోత్సవం వైభవంగా జరుగుతుందని ఆలయ అర్చకుడు శివకుమార్‌స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6గంటలకు పెన్నానదీ తీర్థ సంగ్రహణం, సాయంత్రం 4గంటలకు కన్నెపూజ, సుహాసినీ పూజ, అగ్ని ప్రవేశం, పూర్ణాహుతి కార్యక్రమంలు జరుగుతాయని పేర్కొన్నారు.

సభ్య సమాజం తలదించుకునేలా దాడులు

● రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



నెల్లూరు, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి) : మాజీ మంత్రి పొంగూరు నారాయణ నివాసంపై దాడులు సభ్యసమాజం తలదించుకునెలా ఉన్నాయని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ధ్వజమెత్తారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని వైసీపీ దాడులు చేయిస్తోందని ఆరోపించారు. శనివారం నెల్లూరులోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. టీడీపీ నేతలను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసేలా వందలాది మంది పోలీసులు తనిఖీలు నిర్వహించడం దారుణమన్నారు. ఓటమి తప్పదని భావించిన వైసీపీ ఇలాంటి నీచమైన దాడులకు తెగబడుతోందని దుయ్యబట్టారు. పొంగూరు నారాయణ హుందాగా రాజకీయాలు చేసే వ్యక్తి అని, ఆయనను మానసిక, శారీరక, రాజకీయంగా దెబ్బతీయాలని కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఎవరికీ అధికారం శాశ్వతం కాదన్న విషయాన్ని అధికార పార్టీ నేతలు గుర్తించుకోవాలని సూచించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో అధికారులు భాగస్వాములు కావొద్దని ఆయన హితవు పలికారు.

జగన్ అరాచకాలపై 'శంఖారావం'

రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అరాచకాలపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూరించిన నాథమే 'శంఖారావం' అని ఆ పార్టీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అన్నారు. శనివారం నెల్లూరులోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ మంత్రి పొంగూరు నారాయణ నివాసంపై అధికారులు దాడులు చేయడం దారుణమని ఖండించారు. ఈ సమావేశంలో జెన్ని రమణయ్య, సాబీర్‌ఖాన్, అల్లాభక్షు, దాట్ల చక్రవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటికీ ప్రచారం..

రూరల్ నియోజకవర్గంలోని 21వ డివిజన్ రవీంద్ర నగర్, ఉమ్మారెడ్డిగుంట, మాగుంట లేఅవుట్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే కోటంరెడ్డి సతీమణి సుజితమ్మ, కుమార్తెలు హైందవి, వైష్ణవిలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు.

బడుగుల అభ్యున్నతే చంద్రబాబు ధ్యేయం



వృద్ధురాలితో మాట్లాడుతున్న దినేష్‌రెడ్డి

కోవూరు, ఫిబ్రవరి10: రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గా అభ్యున్నతే టీడీపీ అధినేత చంద్రబాబు ధ్యేయమని ఆ పార్టీ కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. పడుగుపాడు మజరా బండారుమాన్యంలో శనివారం బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక చేపట్టనున్న పథకాలను వివరిస్తూ ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చెంబేటి పెంచలయ్య, సూరిశెట్టి శ్రీనివాసులు, ఇంతా మల్లారెడ్డి, బాలరవి, తిరుమూరు అశోక్‌రెడ్డి, నాటకరాని వెంకట్, ఉయ్యూరు వేణు తదితరులు పాల్గొన్నారు

జనసేన వీర మహిళ అధ్యక్షురాలుగా శ్రీలక్ష్మి

మనుబోలు, ఫిబ్రవరి 10 : మండల జనసేన వీర మహిళ అధ్యక్షురాలిగా గోవిందరాజపురంకు చెందిన కంటే శ్రీలక్ష్మిని జిల్లా జనసేన అధ్యక్షుడు మనుక్రాంత్‌రెడ్డి ఆదేశాలతో నియమిస్తున్నట్లు సర్వేపల్లి ఇన్‌చార్జ్ బొబ్బేపల్లి సురేష్ నాయుడు శనివారం ప్రకటించారు. ఆమెకు జనసేన కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది టీడీపీ, జనసేన ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు కంటే సుధాకర్, సుబ్రహ్మణ్యం, ఖాదర్‌వలి, పవన్, జాకీర్, కోటి, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం

పొదలకూరు, ఫిబ్రవరి 10 : మండలంలోని బిరదవోలు గ్రామంలో శనివారం నూతన గ్రామ సచివాలయ భవనం, పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ ఢీకొని విద్యార్థి మృతి

నెల్లూరు (క్రైం) : తండ్రి బైక్‌పై స్నేహితుడు ఇంటికి వెళుతున్న ఓ ఇంజనీరింగ్ విద్యార్థిని ఇసుక ట్రాక్టర్ ఢీకొనడంతో మృతి చెందిన ఘటన శనివారం మధ్యాహ్నం నగరంలోని చింతారెడ్డిపాలెం హైవేపై జరిగింది. చింతారెడ్డిపాలెంకు చెందిన మీదూరి కిషోర్‌బాబు, సౌభాగ్యల రెండవ కుమారుడు యువకిషోర్ (18) బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. శనివారం మధ్యాహ్నం తన తండ్రి బైక్ తీసుకొని నవాబుపేటలోని స్నేహితుడి ఇంటికి బయలుదేరాడు. చింతారెడ్డిపాలెం వైపు వెళ్లే బైపాస్ నుంచి ఎన్టీఆర్ నగర్ వైపు బైక్‌పై వెళుతుండగా ఇసుక ట్రాక్టర్ ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడిన యువకిషోర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని జీజీహెచ్‌కు తరలించారు. ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోగా డ్రైవర్ పరారయ్యాడు.

బీజేపీ మండలాధ్యక్షుడిగా పెనమల్లి



పెనమల్లి వెంకటకృష్ణారెడ్డి

మనుబోలు, ఫిబ్రవరి 10: భారతీయ జనతాపార్టీ మనుబోలు మండల అధ్యక్షుడిగా అక్కంపేటకు చెందిన పెనమల్లి వెంకటకృష్ణారెడ్డిని నియమించినట్లు పార్టీ తిరుపతి పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ శని వారం తెలిపారు. మండల అధ్యక్షుడుగా ఉన్న ఓడూరు శ్రీనువాసులు రెడ్డి గతనెల 6వ తేదీన రోడ్డు ప్రమాదంలో మరణించారు. దీంతో ఆయన స్థానం భర్తీ చేస్తూ బీజేపీ అధిష్ఠానం మండల అధ్యక్షుడిగా పెనమల్లిని నియమించింది.

మంత్రి కాకాణి ఊచలు లెక్కపెట్టడం ఖాయం

● మాజీ మంత్రి సోమిరెడ్డి



ప్రభగిరిపట్నంలో టీడీపీలోకి చేరిన వారితో సోమిరెడ్డి

పొదలకూరు, ఫిబ్రవరి 10 : మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి జైలు ఊచలు లెక్కపెట్టడం ఖాయం అని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ప్రభగిరిపట్నం ఎస్సీ కాలనీలో బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన ఎం ఆనంద ప్రసాద్, కాకు పెంచలయ్య, హనుమాన్ ఆధ్వర్యంలో 16 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సోమిరెడ్డి మాట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే సోమశిల దక్షిణ కాలువ పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎం ఆనంద్‌ప్రసాద్, బొమ్మి పెంచలయ్య, టీడీపీ నాయకులు రావూరి కృష్ణమనాయుడు, సురేష్‌రెడ్డి, దావా పెంచలరావు, తలచీరు మస్తాన్‌బాబు, బొద్దులూరి మల్లికార్జుననాయుడు, బక్కయ్యనాయుడు, పులిపాటి వెంకటరత్నంనాయుడు, గుదే రామకృష్ణ, గిరినాయుడు, జనసేన నాయకులు అనీల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని ఆదరించి, గెలిపించండి

మనుబోలు, ఫిబ్రవరి 10 : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించి గెలిపించాలని సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కోరారు. మండలంలోని వడ్లపూడి గ్రామంలో గ్రామ నాయకుడు రఘురామనాయుడు ఆధ్వర్యంలో శనివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీని మరలా అధికారంలోకి తీసుకురావాలని రాజగోపాల్‌రెడ్డి కార్యకర్తలను కోరారు. కాగా, మనుబోలులో నలగర్ల వెంకయ్య భార్య విజయమ్మ ఇటీవల మృతిచెందారు. అలాగే కోదండరామపురంలో కొండా పుల్లయ్య మృతి చెందాడు. ఈ రెండు కుటుంబాలను రాజగోపాల్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పచ్చిపాల రామిరెడ్డి, దండు చంద్రశేఖర్‌రెడ్డి, సాని వెంకటరమణయ్య, రాయపాటి కిరణ్ కుమార్, కలికి సుధీర్‌రెడ్డి, చింతల వెంకటేశ్వర్లు, రాజాగౌడ్, ప్రసాద్, అంకయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైపు యువత మొగ్గు



కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

తోటపల్లిగూడూరు, ఫిబ్రవరి 10 : మండలంలోని వివిధ గ్రామాల నుంచి శనివారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పూల చంద్రశేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డె కిషోర్ ఆధ్వర్యంలో పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పూల చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సాధిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రంలో పార్టీ అధికారంలోకి వస్తే ఏపీకి ప్రత్యేక హోదా లభిస్తుందని యువత కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపుతున్నారన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ కమిటీ సభ్యులు మద్దినేటి శరత్, ఇసుకపాలెం పంచాయతీ నుంచి రాయపు సుధీర్, పామంజి మల్లికార్జున్, ఇనమడుగు శివ, ఉప్పల మస్తానయ్యగౌడ్, కల్లూరు సునీల్, బత్తల సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

నిర్వహణ లోపంతో మూతపడిన ఎన్టీఆర్ సుజల పథకం



చిట్టేపల్లి తిప్ప వద్ద మూతపడిన ఎన్టీఆర్ సుజల పథకం

పొదలకూరు, ఫిబ్రవరి 10 : మండలంలోని 30 పంచాయతీల ప్రజలకు శుద్ధ జలం అందించాలనే లక్ష్యంతో గత టీడీపీ ప్రభుత్వం చేపట్టిన పథకాన్ని వైసీపీ ప్రభుత్వం గాలికొదిలేసింది. ఫలితంగా బయట కొనుక్కొనే ఆర్థిక స్థోమత లేక స్థానికంగా లభించే నీటి వనరులనే వినియోగిం చాల్సిన దుస్థితి నెలకొందని మండల ప్రజలు వాపోతున్నారు. పొదలకూరు మేజర్ పంచాయతీ చిట్టేపల్లి తిప్ప వద్ద గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో గత ప్రభుత్వం 2019లో రూ.4కోట్లు వెచ్చించి పథకాన్ని ప్రారం భించారు. నీటి సరఫరా నిమిత్తం కొత్త ట్రాక్టర్లు సైతం కొనుగోలు చేశారు. కానీ నాలుగేళ్లగా పథకం, ట్రాక్టర్లు నిరుపయోగంగా ఉన్నాయి. ఈ వేసవి కాలంలోనైనా మినరల్ వాటర్‌ను అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

సోదాల పేరుతో రాజకీయ కక్ష సాధింపు

● మాజీ మంత్రి నారాయణ



నారాయణకు హారతులు పడుతున్న మహిళలు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), ఫిబ్రవరి 10: రాజకీయ కుట్రలో భాగంగా కక్ష సాధింపునకు తన నివాసంపై అక్రమంగా సోదాలు చేశారని మాజీ మంత్రి, టీడీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ మండిపడ్డారు. నగరంలోని మూడవ డివిజన్ జాఫర్ సాహెబ్ కాలువ కట్ట, రాజారావు హాస్పిటల్ తదితర ప్రాంతాల్లో శనివారం బాబుష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మసీ డ్రగ్స్ అధికారులు వచ్చారంటూ తనకు ఇంటి నుంచి సమాచారం రాగానే వారికి సహకరించమని తానే చెప్పానని స్పష్టం చేశారు. ఇళ్లంతా జల్లెడపట్టి వెతికి ఆఖరికి ఏమి లేకపోవడంతో వాళ్లే క్లీన్‌షీట్ ఇచ్చి వెళ్లిపోయారన్నారు. తనకు రాజకీయాలు తెలుసని, నీతి నిజాయితీగా రాజకీయాలు చేయడమే మా అధినేత నారా చంద్రబాబునాయుడు తమకు నేర్పారన్నారు. వైసీపీ నేతల్లాగా దోపిడీలు, అక్రమాలకు పాల్పడడం తమకు చేతకాదన్నారు. 2024లో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, వచ్చిన వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్, డ్రింకింగ్ వాటర్, టిడ్కో ఇళ్ల ఈ మూడు ప్రాజెక్టులను పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అప్పగించాలి

● జనసేన ఆధ్వర్యంలో ర్యాలీ, నిరసన



టిడ్కో ఇళ్లను పరిశీలిస్తున్న జానీ మాస్టర్

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), ఫిబ్రవరి 10: అర్హులైన లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల అప్పగించాలని జనసేన పార్టీ నేత జానీ మాస్టర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం నగరంలోని వెంకటేశ్వరపురం నుంచి టిడ్కో ఇళ్ల వరకు లబ్ధిదారులు, జనసేన నాయకులు, జనసైనికులతో కలిసి జానీ మాస్టర్ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇళ్ల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జానీ మాస్టర్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో పేదల సొంతింటి కల కలగానే మిగిలిందన్నారు. గత ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు ఇచ్చి ఉంటే అద్దె ఇంట్లో అవస్థలు పడేవారు కాదన్నారు. టిడ్కో ఇళ్ల వద్ద సరైన నిర్వహణ, పర్యవేక్షణ లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయన్నారు. అధికారంలోకి వస్తే రూపాయికే ఇళ్లు ఇస్తామని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రంగులు మార్చి తన అసలు రంగు బయట పెట్టాడన్నారు. ఇళ్లు ఇప్పించండి మహాప్రభో అని లబ్ధిదారులు మొరపెట్టుకున్నా నగర ఎమ్మెల్యే అనీల్‌కుమార్‌యాదవ్ పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు క్రిష్ణారెడ్డి, వై రవికుమార్, గునుకుల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా 'కృష్ణచైతన్య' వార్షికోత్సవం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వీఎస్‌యూ రిజిస్ట్రార్

నెల్లూరు (విద్య), ఫిబ్రవరి 10 : నగరంలోని కృష్ణచైతన్య జూనియర్ కళాశాల వార్షికోత్సవ సంబరాలు స్థానిక కస్తూరిదేవి గార్డెన్స్‌లో శనివారం అట్టహాసంగా జరిగాయి. కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, వీఎస్‌యూ రిజిస్ట్రార్ ఆర్‌వీ.రామచంద్రారెడ్డి, కళాశాల డైరెక్టర్ ఆర్వీ కృష్ణారెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ 26 ఏళ్ల క్రితం 140 మంది విద్యార్థులతో ప్రారంభమైన కృష్ణచైతన్య విద్యాసంస్థలు నేడు 17వేల మందికి ఉత్తమ విద్యనందిస్తున్నాయన్నారు. వీఎస్‌యూ రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థలను విజయవంతంగా నిర్వహించడంలో డైరెక్టర్‌ల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాణా ప్రమోద్‌రెడ్డి, డీన్స్ శిరీష్‌బాబు, సుధారాణి, జ్యోతి రామాంజనేయులురెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, రమేష్, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంగీత ప్రియులకు వీనులవిందు



ఆర్కెస్ట్రా బృందంతో ఆర్డీవో మలోలా, డాక్టర్ ఏవీఎస్ కృష్ణమోహన్‌రావు

నెల్లూరు (సాంస్కృతికం), ఫిబ్రవరి 10 : జిల్లాలోని సంగీత ప్రియులకు ఎస్ఆర్ ఆర్కెస్ట్రా బ్యాండ్ సరికొత్త సంగీతాన్ని అందించి వీనుల విందు చేసింది. శనివారం సాయంత్రం నెల్లూరు పురమం దిరంలో ఎస్ఆర్ లైవ్ బ్యాండ్ ఆర్కెస్ట్రాను ఆర్డీవో మాలోలా ప్రారంభించారు. నగర చరిత్రలో ఎన్నడూ లేనంతగా ఉన్నత, ఉత్తమ సాంకేతిక విలువలతో కూడిన వివిధ రకాల సంగీత వాయిద్యాల కార్యక్రమం ప్రారంభించినందుకు ఆనందంగా ఉందని ఆర్డీవో అన్నారు. ఈ లైవ్ బ్యాండ్ కార్యక్రమంలో అనుభవజ్ఞులైన సంగీత వాయిద్య కళాకారులు తెలంగాణా, తమిళనాడు కళాకారుల సంగీత లయ విన్యాసాలు ప్రదర్శించారు. 25 కళా సంఘాల అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి, డాక్టర్ ఏవీఎస్ కృష్ణమోహనరావు, మురళీ మోహన్‌రావులు, ఆర్గనైజర్‌లు రాజ్, సాగర్, పెంచలరెడ్డి, ప్రశాంతి పాల్గొన్నారు.

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి సింగిల్ డిజిట్ కూడా రాదు

● టీడీపీ నేత కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

నెల్లూరు (వైద్యం), ఫిబ్రవరి 10 : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి సింగిల్ డిజిట్ కూడా రాదని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన 13వ డివిజన్‌లో బాబూ ష్యూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి టీడీపీ నేత నారాయణను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ వైసీపీని ఓటమి భయం వెంటాడుతుందన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు మొదలైందన్నారు. జనసేన, టీడీపీ సంకీర్ణ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. వైసీపీ చేయించే దాడులలో మాజీ మంత్రి నారాయణకు చెందిన కుక్క కూడా భయపడదని వెల్లడించారు. రాజకీయ కోణంతోనే నారాయణ మెడికల్ కళాశాల, ఆయన నివాసంపై దాడులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

కర్రసాము విజేతలకు అభినందన

నెల్లూరు (సాంస్కృతికం), ఫిబ్రవరి 10 : నగరంలోని చిల్డ్రన్స్‌పార్కులో శనివారం కర్రసాము విజేతలకు అభినందన సభ ఘనంగా జరిగింది. గత ఆదివారం చిన్నారులకు కర్రసాము ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ జి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇండియా కర్రసాము చాంపియన్‌షిప్ 2022-23 పోటీలు జరిగాయి. ఈ పోటీలలో పాల్గొన్న చిన్నారులలో 34 మంది విజేతలుగా నిలిచారు. శనివారం చిల్డ్రన్స్‌పార్కు వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో విజేతలకు బహుమతి ప్రదానం చేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘం వ్యవస్థాపకులు పాములు రమణయ్య, కొట్టే రామమూర్తి, మురళీ ఆర్ట్ మురళీమోహన్‌రావు పాల్గొన్నారు.



కర్రసాము విజేతలు

25న జంగమ సేవా సంఘం వనభోజనం

నెల్లూరు (సాంస్కృతికం), ఫిబ్రవరి 10 : జంగమసేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 25న 10వ వార్షికోత్సవంతో పాటు వనభోజన మహోత్సవం నిర్వహిస్తున్నామని ఆ సంఘం అధ్యక్షుడు గంధవళ్ల దశరధరామయ్య తెలిపారు. శనివారం ఆయన ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విజయ దుర్గా ఆస్థాన పీఠాధిపతులు, అఖిల భారత జంగమ సేవా సమితి అధ్యక్షుడు పత్రి బ్రహ్మయ్య స్వామిజీ ముఖ్య అతిథిగా పాల్గొంగారని తెలిపారు. వనభోజన వేడుకలు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు జరుగుతాయని, జిల్లాలోని జంగమలందరూ తరలిరావాలని ఆయన కోరారు.

నెల్లూరు రూరల్, లేదా గూడూరు టికెట్ ఇవ్వండి

● పీసీసీ సభ్యుడు తలారి బాలసుధాకర్ దరఖాస్తు

నెల్లూరు (వైద్యం), ఫిబ్రవరి 10 : నెల్లూరు రూరల్, లేదా తిరుపతి జిల్లా గూడూరు నియోజక వర్గం నుంచి శాసనసభకు పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని పీసీసీ సభ్యుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తలారి బాలసుధాకర్ దరఖాస్తు చేసుకున్నారు. శనివారం అమరావతి ఆంధ్రరత్న భవన్‌లో ఆయన దరఖాస్తు అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత చేవూరు శ్రీధర్‌రెడ్డి, సీనియర్ నేత రఘురాం ముదిరాజ్ తదితరులు ఉన్నారు.



అమరావతిలో దరఖాస్తు అందచేస్తున్న బాలసుధాకర్

రాష్ట్రస్థాయి కబడ్డీ విజేత బుచ్చి

బుచ్చిరెడ్డిపాళెం, ఫిబ్రవరి10: విజయవాడలో శనివారం జరిగిన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల్లో కబడ్డీలో బుచ్చి అంబేడ్కర్‌నగర్ జట్టు, కాకినాడ జట్టుతో తలపడి విజయం సాధించింది. ఇరుజట్ల మధ్య జరిగిన కబడ్డీ పోటీలో కాకినాడ జట్టుపై ఆరు పాయింట్ల ఆధిక్యంతో బుచ్చి జట్టు గెలుపొందింది.

నేడు ఉచిత వైద్య శిబిరం

బుచ్చిరెడ్డిపాళెం, ఫిబ్రవరి10: మండలంలోని చెల్లాయపాళెంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు స్థానిక అంబేడ్కర్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యుడు సీహెచ్ విజయ్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్లు ఉదయ్‌కుమార్, శేషారత్నం, అవినాష్, వెంకటసుష్మ, రామ్‌నాథ్‌రెడ్డి, శ్రీ దత్తప్రసాద్‌రెడ్డి, సహన, కేఎం ఆసుపత్రి దంత వైద్యుడు గౌస్ మొహిద్దీన్ తదితరులు పాల్గొని, రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దొంగలు బాబోయ్.. దొంగలు..!

● పల్లెలో వరుస ఘటనలతో ప్రజలు బెంబేలు

● గ్రామాల్లో వినిపించని పోలీసు సైరన్



నెల్లూరురూరల్, ఫిబ్రవరి 10 : నెల్లూరురూరల్లో దొంగలు పెట్రేగిపోతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా చోరీలకు పాల్పడుతున్నారు. కంటికి కనిపించిన వస్తువులను అపహరించుకుని వెళుతున్నారు. ఇటీవల వరుసగా జరుగుతున్న సంఘటనలతో రూరల్ ప్రజలు బీతిల్లితున్నారు. దీంతో గ్రామాల్లో రాత్రుళ్లు జాగారాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. అయినా పోలీసు సైరన్ వినపడడం లేదు. నెల్లూరు నగరానికి ఆనుకుని ఉన్న శివారు ప్రాంతాలకే గస్తీలను పరిమితం చేయడంతో దొంగలకు అడ్డూఅదుపు లేకుండా ఉంది. మండలంలోని సౌత్‌మోపూరు గ్రామ పంచాయతీ మొగళ్లపాళెంలో గతనెల 18న ఓ ఇంట్లో తాళాలు పగలుకొట్టి చొరబడిన దొంగలు బీరువాలోని రూ.70 వేలు, బంగారం అపహరించుకుపోయారు. అదే గ్రామంలో ఐదు రోజు నుంచి స్కూటీలో వస్తున్న ఇద్దరు కొత్త వ్యక్తులు గ్రామంలో ప్రజలకు నిద్రలేకుండా చేస్తున్నారు. గొర్రెలు మందలు, ఇంటరి ఇళ్ల వద్దనే సంచరిస్తుండటంతో వారే దొంగలుగా భావించిన స్థానికులు రాత్రుళ్లు ఈ గ్రామంలో ప్రజలే గస్తీకాస్తున్నారు. రెండు నెలల క్రితం ఇదే ఊర్లో రామాలయంలో చోరీ జరిగింది. కానీ పోలీసులు ఎలాంటి నిఘా పెట్టుకపోవడంతోనే ప్రస్తుత ఆందోళనకు కారణమంటూ ఇక్కడి ప్రజలు వాపోతున్నారు. కాగా నెల్లూరు నగరానికి ఆనుకుని ఉన్న పెద్దచెరుకూరు పరిధిలోని సిరి గార్డెన్స్‌లో రెండు రోజుల క్రితం నూతన నిర్మాణంలో ఉన్న ఇళ్లలో విద్యుత్ వైర్లు భారీగా చోరీకి గురయ్యాయి. వీటి విలువల రూ.2 లక్షల వరకు ఉంటుందని బాధిత నిర్మాణదారులు చెప్తున్నారు. ఇదే ప్రాంతంలో ఇంటి ముందు ఉంచిన ఆటోల్లో బ్యాటరీలు తరుచూ చోరీకి గురవుతున్నాయి. ఇవన్నీ తాజాగా వారం రోజుల వ్యవధిలో జరిగిన ఘటనలే కావడంతో గమనర్హం.

మామూళ్ల వసూళ్లకే పరిమితమైన క్రైం పార్టీ

నెల్లూరురూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో అవాంఛనీయ ఘటనలు, అసాంఘిక కార్యకలాపాలు, చోరీలు, జూదాలు నిర్వహణపై ఆరా తీస్తూ, అందుకు కారణమైన వ్యక్తులను నిలువరిస్తూ, శాంతి భద్రతలను పర్యవేక్షించాల్సిన క్రైం పార్టీ మామూళ్ల వసూళ్లకే పరిమితమవుతుందన్న విమర్శలున్నాయి. బెల్టు షాపుల వద్ద మద్యం సీసాలు, ఇసుక ట్రాక్టర్ల వద్ద, మట్టి, గ్రావెల్ వంటి అక్రమ రవాణాల వద్ద మామూళ్ల వసూళ్లకే పరిమితమవుతున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇటీవల సంక్రాంతి పండుగల్లో జూదాలు నిర్వహణ సమయాల్లో భారీగా ముడుపులు తీసుకున్న క్రైం పార్టీ కనీసం జూదాలపై నామమాత్రపు దాడులు కూడా చేయలేదన్న వానద వ్యక్తమవుతోంది. ఇప్పటికైన జిల్లా ఎస్పీ తమ ప్రాంతాల్లో గస్తీ ఏర్పాటు చేసి శాంతిభద్రతలను నెలకొల్పాలని రూరల్ ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు వేస్తేనే ఓటేస్తాం



షార్ రోడ్డులో అట్టకానితిప్ప వద్ద ఫ్లెక్సీ కడుతున్న యువత



శనివారం ఉదయం పేర్నాడు రోడ్డులో గ్రామస్తుల నిరసన

• పులికాట్ పల్లెల పోరుబాట • అన్ని పార్టీల నాయకుల మద్దతు కూడగడుతున్న యువత

ప్రభుత్వాలు మారుతున్నాయి.. ప్రజాప్రతినిధులు, నేతలు, అధికారులు వస్తున్నారు.. వెళ్తున్నారు. అయినా పులికాట్ తీర ప్రాంత రహదారులు మాత్రం బాగుపడడం లేదు. దేశానికే తలమానికమైన రాకెట్ ప్రయోగ కేంద్రం షార్ పక్కనే ఉన్న ఈ గ్రామానికి నేటికీ సరైన రోడ్డు మార్గం లేదు. ఉన్న అరకొర గ్రావెల్ రోడ్డు సైతం మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో కోతకు గురై అధ్వానంగా మారింది. దీంతో బస్సులు సైతం గ్రామాలకు వెళ్లకపోవడంతో పులికాట్ పల్లె ప్రజలతో పాటు విద్యార్థులకూ అవస్థలు తప్పడంలేదు.దీంతో ఇన్నాళ్లూ ఎదురుచూసిన పులికాట్ పల్లె ప్రజలు పోరుబాటకు సిద్ధమయ్యారు.గ్రామాల్లో యువత ముందుకొచ్చి అన్ని గ్రామాల్లో సమావేశాలు పెట్టుకొని తారు రోడ్డు వేస్తేనే ఓటు.. లేదంటే ఎన్నికలు బహిష్కరిస్తామంటూ పార్టీలకతీతంగా తీర్మానాలు చేస్తున్నారు. కడపత్ర, దామరాయి, కొరిడి, వేనాడు పంచాయతీల్లోని గ్రామస్తులు శుక్రవారం రాత్రి తీర్మానాలు చేశారు. ఈ నాలుగు పంచాయతీల్లో దాదాపు 29 గ్రామాల ప్రజలున్నారు. పులికాట్ మధ్యలో గ్రామాలుండడంతో పర్యావరణానికి ఇబ్బందని సరస్సు సమీపంలో తారు రోడ్డు నిర్మాణం చేపట్టకూడదంటూ వన్యప్రాణి విభాగం అడ్డంకులు చెప్పడంతో తారు రోడ్డు కలగానే మిగిలింది. మిచౌంగ్ తుఫాన్ తీర ప్రాంతాలను ముంచెత్తడంతో ఉన్న గ్రావెల్ రోడ్లూ పూర్తిగా మునిగి కోతకు గురయ్యాయి.



శుక్రవారం రాత్రి సమావేశమైన వేనాడుమూల గ్రామస్తులు

దాదాపు నెల రోజుల పాటు గ్రామాలకు బస్సులు వెళ్లలేని పరిస్థితి. ప్రభుత్వం కూడా రోడ్డు మరమ్మతుల గురించి పట్టించుకోలేదు. దీంతో పులికాట్ పల్లెలతో పాటు తడ మండలం వేనాడు దీవివాసులు కూడా తారు రోడ్డు కోసం పోరుబాటకు సిద్ధపడ్డారు. పక్కనే ఉన్న శ్రీహరికోటకు తారురోడ్డు వుంటే లేని అభ్యంతరం ప్రజలు నివాసం ఉండే గ్రామాలకు రోడ్డేస్తే పర్యావరణం దెబ్బతింటుందా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పక్షులు ముఖ్యమా.. ప్రజలు ముఖ్యమా ప్రభుత్వాలు తేల్చుకోవాలంటూ ఆయా గ్రామాల్లో సమావేశాలు పెట్టి తీర్మానాలతో నిరసన వ్యక్తం చేస్తున్నారు. శ్రీహరికోటకు వెళ్లే మార్గాల్లో పలుచోట్ల రోడ్డు ముద్దు.. ఓటు వద్దు అంటూ ఫ్లెక్సీలు కట్టారు. రోడ్డే ముద్దు.. పార్టీలు వద్దు అంటూ తారు రోడ్డు నిర్మాణం కల్పించకపోతే ఎన్నికలను బహిష్కరిస్తామంటూ అల్టిమేటం జారీ చేస్తున్నారు.అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు కూడా కలిసి పోరాటం చేస్తామని ముందుకొస్తున్నారు. తారు రోడ్డు నిర్మాణం జరిగే వరకు పోరాటాలు సాగుతాయని పులికాట్ పల్లెవాసులు హెచ్చరిస్తున్నారు.

-సూళ్లూరుపేట

అద్భుతం... సృజనాత్మక దృక్పథం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 10: గురువుల నేతృత్వంలో విద్యార్థుల సృజనాత్మకత వెల్లివిరిసింది. శ్రీకాళహస్తి జడ్పీ బాలుర హైస్కూల్లో శనివారం ప్రారంభమైన రెండు రోజుల జిల్లాస్థాయి ఇన్స్పైర్ మనక్ వైజ్ఞానిక ప్రదర్శనలో పలువురు విద్యార్థులు తమ ఆవిష్కరణలతో ప్రముఖుల మెప్పు పొందారు.దైనందిన జీవనంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించే సరికొత్త ఆలోచనలకు విద్యార్థులు శ్రీకారం చుట్టారు.ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డీఈవో శేఖర్,జిల్లా సైన్స్ అధికారి భానుప్రసాద్, సీఎంవో సురేష్, ఎంఈవోలు భువనేశ్వరి, బాలయ్య, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఎన్ఐఎం పరిశీలకులు మహ్మద్ రయిజ్, దివ్యాన్ష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల ఆవిష్కరణలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ తదితరులు

మద్యం సేవిస్తే బండి నడవదంతే



శ్రీకాళహస్తి పట్టణం బాబు అగ్రహారంలోని హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న పవన్ కుమార్. ఉపాధ్యాయురాలు వరలక్ష్మి పర్యవేక్షణలో ఈ ప్రయోగాన్ని ప్రదర్శించాడు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్న విషయం తెలిసిందే. వీటిని అరికట్టేందుకు ఆల్కహాల్ సెన్సార్, వాయిస్ సెన్సార్, మైక్రో కంట్రోలర్ పరికరాలతో సర్క్యూట్‌ను రూపొందించారు. వాహనంలోని ఇంజన్‌కు దీన్ని అనుసంధానం చేస్తారు. డ్రైవర్ మద్యం సేవించి సీట్లో కూర్చొగానే నోటి నుంచి వెలువడే వాసన, మాటల శబ్దాల నుంచి ఈ పరికరం మద్యం పరిమాణాన్ని గుర్తిస్తుంది. పరిమితి దాటినట్లు మైక్రో కంట్రోలర్ నిర్ధారణకు వస్తే వెంటనే ఇంజన్ దానంతట అదే ఆగిపోతుంది.డ్రైవర్ మారేవరకు వాహనం కదలదు.

గుండెపోటును ముందుగానే గుర్తిస్తే



బుచ్చినాయుడు కండ్రిగ మండలం సహజ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న కార్తీక్ ఉపాధ్యాయుడు సురేష్ నాయుడు పర్యవేక్షణలో మంచి ప్రయోగాన్ని ప్రదర్శించాడు. ఇటీవల గుండెపోటుతో చాలామంది హఠాన్మరణం చెందుతున్న నేపథ్యంలో హృదయ స్పందనను ముందుగానే పసిగట్టి ఆ వ్యక్తికి అలారం రూపంలో హెచ్చరిక వస్తే వెంటనే వైద్యం పొందవచ్చు కదా అని ఆలోచించాడు. ఎలక్ట్రానిక్ సెన్సార్ ద్వారా గుండెపోటు సంభవించడానికి ముందు శబ్దంతో పాటు హృదయ స్పందనలో తేడాలను డిస్ప్లేలో ఈ పరికరం చూపుతుంది.

కునుకుతో ప్రమాదాలకు చెక్



చంద్రగిరి మండలం ఐతేపల్లి జడ్పీ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న నిహిత టీచరు సురేష్ పర్యవేక్షణలో కునికిపాట్లతో జరిగే రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టే ప్రయోగాన్ని ప్రదర్శించింది. కనురెప్పల కదలిక ఆధారంగా పనిచేసే కళ్ళజోడును రూపొందించింది.డ్రైవింగులో ఈ కళ్లద్దాలు ధరించి వాహనం నడుపుతున్నప్పుడు కునుకు తీస్తే వెంటనే అద్దాల నుంచి శబ్దంతో హెచ్చరిక వస్తుంది. అలాగే వైబ్రేషన్ రావడంతో డ్రైవరు అప్రమత్తం కావచ్చు.

రైలు పట్టాలపై విద్యుదుత్పత్తి



రేణిగుంట జడ్పీ హైస్కూల్లో టెన్త్ చదువుతున్న ఈ రవీంద్ర ఉపాధ్యాయుడు నాగరాజు సూచనలతో రైలు పట్టాలపై విద్యుదుత్పత్తి ప్రయోగాన్ని ఆవిష్కరించారు. పట్టాలపై రైలు చక్రాలు దొర్లే సమయంలో మెకానికల్ ఎనర్జీ ఉద్భవిస్తుంది. దీనినే కైనెటిక్ ఎనర్జీ అంటారు. రైలు పట్టాలపై డైనమో సిద్ధాంతం ద్వారా మెకానికల్ ఎనర్జీతో విద్యుదయస్కాంత శక్తిని ఉత్పత్తి చేయవచ్చు. దానిని ఏసీ కరెంటుగా నిల్వ చేసుకోవడం ద్వారా తిరిగి అవసరాలకు డీసీ కరెంటుగా కన్వర్ట్ చేసుకోవచ్చు. రైలు పట్టాలపై వృధాగా పోతున్న మెకానికల్ శక్తిని విద్యుత్ శక్తిగా మార్చే ఆలోచన ఇది.

రుయాస్పత్రికి వెంకటగిరి యువకుడి కళ్లు దానం

తిరుపతి సిటీ, ఫిబ్రవరి 10 : తిరుపతి రుయాస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన వ్యక్తి కళ్లను అతడి కుటుంబ సభ్యులు శనివారం దానం చేశారు. వెంకటగిరి మండలం యల్లంపల్లికి చెందిన సీహెచ్ సాయిరాం(33) అనారోగ్యంతో రుయాస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు.ఈ విషయం తెలుసుకున్న కంటి విభాగం ప్రొఫెసర్ డాక్టర్ చలపతిరెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను కలిసి కంటిదానం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించడంతో వారు అంగీకరించారు. వెంటనే సాయిరాం కళ్లను సేకరించి రుయాస్పత్రిలోని ఐ బ్యాంక్‌కు తరలించారు.



సీహెచ్ సాయిరాం

పాఠశాల వార్షిక వేడుకలో యువకుడిపై హత్యాయత్నం

• భయభ్రాంతులైన మహిళలు,పిల్లలు



గాయపడిన మీర్జావలి

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 10: యువకుడిపై హత్యాయత్నం జరగడంతో పాఠశాల వార్షిక వేడుకల్లో కలకలం రేగింది. ఈ ఘటన శ్రీకాళహస్తిలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుడి బంధువుల కథనం మేరకు...శ్రీకాళహస్తి పట్టణం మంచినీళ్ల గుంట ప్రాంతానికి చెందిన మీర్జావలి (22) ఓ చిల్లర దుకాణంలో పనిచేస్తుంటాడు. వీఎంసీ కూడలిలోని ఓ ప్రైవేటు పాఠశాలలో శనివారం వార్షిక వేడుకలు జరిగాయి. ఇందులో భాగంగా కొందరు యువకులు అక్కడికి చేరి చిందేశారు. వారిలో కొందరు మీర్జావలి పైన పడుతూ ఉండడంతో దూరంగా జరగాలంటూ మందలించాడు. దాంతో ఆగ్రహించిన యువకులు వెంటనే కత్తి తీసి మీర్జావలి వీపులో పొడిచి పరారయ్యారు. ఈ దుర్ఘటనతో ఆ ప్రాంగణం అంతా అల్లకల్లోలంగా మారింది. మహిళలు, పిల్లలు భయభ్రాంతులయ్యారు. తీవ్రంగా గాయపడిన మీర్జావలీని స్థానికులు చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు.రక్తస్రావం ఆగకపోవడంతో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాస్పత్రికి తరలించారు.

తమిళ యువకుడి మృతదేహం వెలికితీత



శ్యామ్ మృతదేహం

నాగలాపురం, ఫిబ్రవరి 10: నాగలాపురం మండల పరిధిలోని సద్దికూడు మడుగుకు విహార యాత్రగా వచ్చి గురువారం గల్లంతైన యువకుడు శ్యామ్(20) మృతదేహాన్ని ఎట్టకేలకూ శనివారం వెలికితీశారు. రెండు రోజులుగా నాగలాపురం పోలీసులు, సత్యవేడు అగ్నిమాపక దళ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టినా మృతదేహం ఆచూకీ దొరకలేదు.మూడవ రోజైన శనివారం ఉదయం మళ్లీ పోలీసులు మడుగులో గాలింపు చర్యలు చేపట్టి శ్యామ్ మృతదేహాన్ని వెలికితీశారు.సంఘటనా స్థలంలోనే సత్యవేడు ప్రభుత్వ వైద్యాధికారి పోస్టుమార్టం నిర్వహించి మృతుడి తల్లిదండ్రులకు శవాన్ని అప్పగించారు. ఎస్ఐ ఓబయ్య కేసు నమోదు చేశారు.

వైసీపీ కార్పొరేటర్ మాయాజాలం

రెండిళ్లలో 60 ఫేక్ ఓట్లను గుర్తించిన టీడీపీ

తిరుపతి, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలో వైసీపీ నేతల దొంగ ఓట్ల మాయాజాలాలు మరిన్ని వెలుగుచూస్తున్నాయి. 34వ డివిజన్ కార్పొరేటర్ శ్రావణి భర్త మునిరామిరెడ్డికి చెందిన ఇంటిలో 60కి పైగా దొంగ ఓట్లున్నట్టు తాజాగా టీడీపీ నేతలు గుర్తించారు. రైల్వేకాలనీలోని కార్పొరేటర్‌కు చెందిన పాత డోరు నెంబరు 18-4-54 (ఎన్నికల డోరునెంబరు 18-38 ఎస్4-402) రెండు ఇళ్లలో పెద్దఎత్తున దొంగ ఓట్లున్నట్టు తెలియడంతో టీడీపీ నేతలు అక్కడికెళ్లి ఓటరు జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ పాత డోరు నెంబరు పేరుతో 30ఓట్లు, ఎన్నికల డోరు నెంబరు పేరుతో 30కిపైగా ఓట్లున్నాయని చెప్పారు. ఎమ్మెల్యే, డిప్యూటీ మేయర్ల తరహాలోనే కార్పొరేటర్లు, వైసీపీ చోటా నాయకులు కూడా దొంగ ఓట్లను చేర్చడంలో అత్యుత్సాహం చూపిస్తున్నారన్నారు. కార్పొరేటర్ భర్త బూత్ నెంబర్లు 115, 118, 114ల్లో ఓట్లు పెట్టుకున్నారన్నారు. తమ్ముడి భార్యకు రెండు ఓట్లు నమోదు చేసుకున్నారన్నారు. ఇక్కడ డెత్ ఓట్లు తొలగించమని బీఎల్వో నుంచి కలెక్టర్ వరకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని స్థానిక టీడీపీ నేతలు సుగుణమ్మకు ఫిర్యాదు చేశారు. ఒకే పేజీలో ఇన్ని ఫేక్ ఓట్లు ఎలా వస్తాయన్న ఆమె వీటన్నింటిపై ఈసీకి ఫిర్యాదు చేస్తామన్నారు.టీడీపీ క్లస్టర్ ఇంచార్జి మునిశేఖర్ రాయల్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాద్, ప్రకాష్, యూనిట్ ఇంచార్జి సురేష్ కుమార్, నాయకులు బుల్లెట్ రమణ, మహేష్ యాదవ్, కంకణాల రజనీకాంత్, సుబ్బుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



దొంగ ఓట్లను గుర్తించిన ఇంటిముందు టీడీపీ నేతలు


గూడూరు
సూళ్లూరుపేట/వెంకటగిరి

తుది జాబితా కూడా తప్పుల కుప్పే


- మృతుల ఓట్లు భద్రం.. బతికున్నవారి పేర్లు మాయం
- భారీగా డబుల్ ఎంట్రీలు

గూడూరు, ఫిబ్రవరి 10: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితాలో తప్పొప్పులను సవరించి అధికారులు విడుదల చేసిన తుది జాబితాలోనూ తప్పిదాలు వెలుగు చూస్తున్నాయి. ప్రధానంగా మృతి చెందినవారి ఓట్లు, డబుల్ ఎంట్రీలను తొలగించకపోవడంతో పాటు ఒక బూత్‌లోని ఓటర్లను మరో బూత్‌లో చేర్చడం వంటి తప్పులు అలాగే ఉన్నాయి. ఉదాహరణకు.... గూడూరు పట్టణంలోని 33వ బూత్ ఓటర్ల జాబితా సీరియల్ నంబరు 681లో మసీదువీధికి చెందిన దిల్షాద్ షేక్ అనే మహిళ ఓటు ఉండగా, 35వ బూత్‌లో సీరియల్ నంబరు 73లోనూ ఆమె పేరుమీద మరో ఓటు ఉంది. అదేవిధంగా 33వ బూత్‌లో సీరియల్ నంబరు 676లో మసీదువీధికి చెందిన వహీదా షేక్ అనే మహిళ ఓటు ఉండగా, 35వ బూత్ సీరియల్ నంబరు 67లో ఇదే పేరుతో ఓటుంది. 33వ బూత్‌లో సీరియల్ నంబరు 635లో మసీదువీధికి చెందిన మహ్మద్‌బాషానీ నాలుగు నెలల క్రితం మృతి చెందినా అతని ఓటు తొలగించలేదు. 35 బూత్‌లో సీరియల్ నంబరు 64లో మసీదువీధికి చెందిన ఫిరోజ్‌అహ్మద్ మూడేళ్ల క్రితం మృతిచెందారు. అయినా అతని ఓటు తొలగించలేదు. 33వ బూత్‌లో సుమారు 8మంది మృతుల ఓట్లు, 10 డబుల్ ఎంట్రీలు, 35వ బూత్‌లో ఐదుగురు మృతుల ఓట్లు, 12 డబుల్ ఎంట్రీలు ఉన్నాయి. ముసాయిదా ఓటర్ల జాబితాలోనే ఇవన్నీ గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తొలగించలేదని టీడీపీ నాయకులు, బీఎల్ఏలు ఆరోపిస్తున్నారు.

నాయుడుపేట: పట్టణంలోని మంగపతి నాయుడు నగర్, డోర్ నెంబరు 7-7-82లో కొండూరు రాఘవరాజు నివాసం ఉంటున్నారు. ఆయన బతికే ఉన్నా ఓటు తొలగించారు. డోర్ నెంబరు 7-7-74లో ఉండే వేమసాని సుందరరామ నాయుడు మృతి చెందినా ఆయనకు బూత్ నెంబరు 70 సీరియల్ 714లో ఓటు ఉంది. అలాగే డి.రాజగోపాలపురంలో డోర్ నెంబరు 3-1-192లో ఉండే ఉక్కా శివశంకర్, డోర్ నెంబరు 3-1-225లో ఉండే యల్లశిరి జయచంద్రారెడ్డి మృతిచెందినా వారి పేర్లను తొలగించలేదు.



నాయుడుపేటకు చెందిన కొండూరు రాఘవరాజు బతికున్నా జాబితా నుంచి తొలగించిన దృశ్యం



ఉక్కా శివశంకర్ మృతిచెందినా అలాగే ఉన్న పేరు



గూడూరు పట్టణంలోని 33, 35 బూత్‌లలో ఉన్న మహిళలకు డబుల్‌ఎంట్రీలు

అరాచక పాలనకు చరమగీతం పాడండి



కరపత్రాలను అందజేస్తున్న పాశం సంధ్యారాణి

గూడూరు, ఫిబ్రవరి 10: రాష్ట్రంలో వైసీపీ సాగిస్తున్న అరాచక పాలనకు రానున్న ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సతీమణి సంధ్యారాణి అన్నారు. శనివారం స్థానిక సనత్‌నగర్, నరసయ్యగుంట ప్రాంతాలలో టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం మద్యపాన నిషేధాన్ని అమలుచేస్తానని హామీ ఇచ్చి నెరవేర్చలేదన్నారు. మహిళలపై దౌర్జన్యాలు, దాడులు పెరిగిపోయాయన్నారు. రాష్ట్రం తిరిగి అభివృద్ధి సాధించాలంటే చంద్రబాబునాయుడు సీఎం కావాలన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో శీలం కిరణ్‌కుమార్, పులిమి శ్రీనివాసులు, నరసింహులునాయుడు, చంద్రమౌళి, మోహన్, శ్రీధర్, గురవయ్య, భాస్కర్, నారాయణ, వెంకటేశ్వర్లు, సాయి, జనార్దనరెడ్డి, గాయం రమణయ్య, అమరయ్య, భారతి, కల్పన, ఔరంగ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మెడలు వంచైనా గంగ నీటిని విడుదల చేయిస్తా: కురుగొండ్ల



సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

వెంకటగిరి, ఫిబ్రవరి 10: ప్రభుత్వం మెడలు వంచైనా తెలుగుగంగ నీటిని విడుదల చేయించి, రైతులకు సాగునీటి కష్టాలు తీరుస్తానని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. గత టీడీపీ హయాంలో కండలేరు నీటి మట్టం డెడ్ స్టోరేజ్‌కు చేరుకొన్నా యంత్రాలతో పంపింగ్ చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించి రైతులను ఆదుకొన్నట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం కండలేరులో 12 టీఎంసీల వరకు ఉన్నా రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రైతులకు ముందే చెప్పకుండా పంటలు సాగుచేశాక నీరు ఇవ్వలేమంటే ఎలా అని కురుగొండ్ల ప్రశ్నించారు. నీటిని విడుదల చేయకపోతే కండలేరు డ్యాంవద్ద నిరాహార దీక్షకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు తోట కృష్ణయ్య, టీడీపీ నాయకులు కేవీకే ప్రసాద్ నాయుడు, పప్పు చంద్రమౌళిరెడ్డి, పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి, కాపా శ్రీనివాసులు నాయుడు, పచ్చిగళ్ల రత్నం, తాండవ చంద్రారెడ్డి, నరసింహులు, వెంకటేశ్వర్లు నాయుడు, సుధ తదితరులు పాల్గొన్నారు.

ఆల్తూరుపాడును ఎందుకు పూర్తి చేయలేదు?

వెంకటగిరిటౌన్, ఫిబ్రవరి 10: టీడీపీ హయాంలో ప్రారంభించిన ఆల్తూరుపాడు రిజర్వాయర్‌ను ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం స్థానిక ఎన్‌జేఆర్ భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కరువు, చంద్రబాబు నాయుడు కవల పిల్లలన్నారు. టీడీపీ అధికారంలో ఉంటే పంటపొలాలన్నీ బీడుగా మారుతాయన్నారు. వైసీపీ ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను టీడీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. రైతులకు తెలుగుగంగ నీరు వస్తున్నాయని, రైతులు అవసరాన్ని బట్టి వాడుకోవాలని కోరారు. మున్సిపాలిటీలోని ప్రభుత్వ భూములపై నివేదిక వేసి పర్యవేక్షిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

రాక్షస పాలనను సాగనంపండి: పాశం



మహిళకు కరపత్రం అందజేస్తున్న పాశం సునీల్‌కుమార్

చిట్టమూరు, ఫిబ్రవరి 10: రాష్ట్రాన్ని పట్టిపీడిస్తున్న రాక్షస పాలనను సాగనంపాలని గూడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పాశం సునీల్‌కుమార్ అన్నారు. శనివారం మల్లాం గ్రామంలో జరిగిన బాబు ష్యూరిటీ.. భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ మండల కన్వీనర్ గణపర్తి కిషోర్‌నాయుడు, కామిరెడ్డి సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలను అందించారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహాశక్తి పథకం ద్వారా తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, దీపం పేరుతో ఏడాదికి మూడు సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జనార్దనరెడ్డి, నల్లారెడ్డి రాజేష్‌రెడ్డి, గుంపర్ల చిన్నారావు, కాపులూరు చెంచురామయ్య ఆచారి, హరనాథ్, పవన్, కల్లూరు మణి, గణపతి, ముత్తు, వెంకటరమణయ్య, మురళీధర్, ఉదయ్, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంపై అవగాహన

కోట, ఫిబ్రవరి 10: మండల పరిధిలోని విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నెల్లూరు జీజీహెచ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు రక్తదానంపై అవగాహన కల్పించారు. డాక్టర్లు సుబ్రహ్మణ్యం, సింధూజ మాట్లాడుతూ రక్తదానం వల్ల ఉపయోగాలు, రక్తం ఇచ్చే విధానాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌రెడ్డి, ఆయా విభాగాధిపతులు ఉన్నారు. అలాగే కోటలోని ప్రభుత్వాస్పత్రిలో వాకాడు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. డీఎం మధుశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో 25 మంది కార్మికులు రక్తదానం చేశారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

నాయుడుపేట, ఫిబ్రవరి 10: నాయుడుపేటలోని మేరీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాండురంగయ్య, విమలమ్మ దంపతులు తమ మనవడు ఈషన్ పుట్టినరోజు సందర్భంగా దుస్తులు పంపిణీ చేశారు. మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఆశ్రమ నిర్వాహకుడు సునీతబెన్ని పాల్గొన్నారు.

మాజీ సర్పంచు మృతి



దయాకర్‌రెడ్డి (ఫైల్‌ఫొటో)

కోట, ఫిబ్రవరి 10: కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాళెం మాజీ సర్పంచు పెనుబోలు దయాకర్‌రెడ్డి(78) శనివారం గుండెపోటుతో మృతి చెందారు. గత కొంత కాలంగా గుండె సంబంధించి వ్యాధితో బాధపడుతున్న ఆయన శనివారం తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబసభ్యులు ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మృతి చెందారు. దయాకర్‌రెడ్డి నెల్లూరుపల్లి కొత్తపాళెం సర్పంచుగా, సింగిల్ విండో చైర్మన్‌గా, జలసంఘం అధ్యక్షుడిగా పనిచేశారు. గతంలో టీడీపీలో ఉన్న ఆయన కొంతకాలం క్రితం వైసీపీలో చేరారు.

ఆన్‌లైన్ మోసంపై కేసు నమోదు

నాయుడుపేట టౌన్, ఫిబ్రవరి 10: పట్టణంలో ఓ మహిళను ఆన్‌లైన్‌లో రూ.10 లక్షలు మోసం చేసిన సంఘటనపై శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆన్‌లైన్‌లో బంగారం విక్రయిస్తానంటూ ఓ వ్యక్తి నాయుడుపేట పట్టణానికి చెందిన మహిళ నుంచి విడతల వారీగా రూ.10 లక్షలు అకౌంట్‌లో జమ చేయించుకున్నాడు. ఆ తరువాత అతని నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో బాధితురాలు నాయుడుపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

చెంగాళమ్మ ఆలయ ఈవోగా వెంకటేశ్వర్లు



సూళ్లూరుపేట, ఫిబ్రవరి 10: చెంగాళమ్మ ఆలయ ఈవోగా దోబగుంట వెంకటేశ్వర్లు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఉన్న ఈవో శ్రీనివాసరెడ్డి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నెల్లూరు రంగనాయకులస్వామి ఆలయ ఈవోగా ఉన్న వెంకటేశ్వర్లును నియమించారు.

పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

వెంకటగిరిటౌన్, ఫిబ్రవరి 10: వెంకటగిరి - నాయుడుపేట మార్గంలో తెలుగుగంగ కాలువ వద్ద శనివారం ఓ కారు అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. 9వ బెటాలియన్‌లో పనిచేస్తున్న ప్రసన్న కుమార్ నాయుడుపేటకు వెళ్తుండగా తెలుగుగంగ కాలువ దాటిన తరువాత రోడ్డుపై కుక్క అడ్డుగా వచ్చింది. దానిని తప్పించబోయే క్రమంలో కారు అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. కారులో ప్రసన్న కుమార్ ఒకరే ఉన్నారు. ఆయనకు ఎటువంటి ప్రమాదం జరగలేదు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

తడ, ఫిబ్రవరి 10: మండల పరిధిలోని రామాపురం, పెరియవట్టు పంచాయతీలలో పోలింగ్ కేంద్రాలను సూళ్లూరుపేట ఆర్డీవో చంద్రముని పరిశీలించారు. శనివారం తడకు వచ్చిన ఆయన ఆయా పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు, ఇతర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును ఎటువంటి ఇబ్బందులు లేకుండా వినియోగించుకునేలా ఏర్పాట్లు చేసుకున్నామని ఆర్డీవో తెలిపారు. ఆయన వెంట తహసీల్దారు సయ్యద్ ఇక్బాల్, డిప్యూటీ తహసీల్దారు శరత్‌బాబు, ఇతర అధికారులు ఉన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

చిల్లకూరు, ఫిబ్రవరి 10: మండలంలోని చింతవరం గ్రామంలో ఆదివారం గూడూరు ప్రవీణ్ ఐ కేర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ఆస్పత్రి సిబ్బంది తెలిపారు. 8:30నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు వైద్యశిబిరం ఉంటుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బీజేపీని గెలిపించండి

గూడూరు, ఫిబ్రవరి 10: రానున్న ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని బీజేవైఎం రాష్ట్రఅధికార ప్రతినిధి మనోజ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని వేములపాళెం గ్రామంలో బీజేవైఎం ఆధ్వర్యంలో పల్లెకు పోదాం.... ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పేదప్రజలకు అనేక సంక్షేమపథకాలను అమలు పరుస్తున్నారన్నారు. రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో శివశంకర్, కిరణ్, మహేష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

గూడూరు, ఫిబ్రవరి 10: చిల్లకూరు మండలం రెట్టపల్లి గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి కిడ్నీవ్యాధితో బాధపడుతుండటంతో వైద్యం చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి రూ.2లక్షలు మంజూరైంది. శనివారం స్థానిక సనత్‌నగర్‌లోని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్‌రావు సీఎం సహాయనిధి చెక్కును బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో బొమిడి శ్రీనివాసులు, పూర్ణచంద్ర తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు నిత్యావసరాల పంపిణీ

గూడూరు, ఫిబ్రవరి 10: స్థానిక రోటరీభవన్‌లో శనివారం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు నిత్యావసరాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మయూరిశ్యామ్‌యాదవ్, రవికుమార్, బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు రొట్టెలు

గూడూరు, ఫిబ్రవరి 10: స్థానిక ఏరియా ఆస్పత్రిలో శనివారం సేవాభారతిసంస్థ ఆధ్వర్యంలో గర్భిణులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధి మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో ఈ సంస్థను ఏర్పాటు చేసి పలు సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాఘవ, హర్ష, సందీప్, పవన్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పాలన కోసం ప్రజల ఎదురు చూపు: నెలవల



సమావేశంలో మాట్లాడుతున్న నెలవల సుబ్రహ్మణ్యం

నాయుడుపేట టౌన్, ఫిబ్రవరి 10: టీడీపీ పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ అరాచకపాలన మీద దండయాత్ర చేసేందుకు నారా లోకేశ్ శంఖారావం పూరిస్తున్నారన్నారు.రాష్ట్రంలో యువతకు దశ.. దిశ నిర్దేశించేది లోకేశ్ అని అన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి యువత, బడుగు, బలహీన వర్గాలు, మహిళలను చైతన్యం చేశారని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు విజయకుమార్ నాయుడు, సంచి కృష్ణయ్య, శోభన్‌నాయుడు, దార్ల రాజేంద్ర, శేఖర్‌నాయుడు, ప్రసాద్‌నాయుడు, వెంకటేశ్వర్లు, నిరంజన్, మాజీ ఎంపీపీ కన్నెమ్మ, సుజాత, సుగుణమ్మ, సంపూర్ణమ్మ, ముత్యాలయ్య, చక్రపాణి, తదితరులు ఉన్నారు.

పెంచలకోన ఆలయ ఈవో బదిలీ



పెంచలకోన ఆలయ కమిషనర్‌గా బాధ్యతలు చేపడుతున్న సాగర్‌బాబు

నెల్లూరు(సాంస్కృతికం), ఫిబ్రవరి 10: నెల్లూరు జిల్లాలో పలు ఆలయాల ఈవోలకు పదోన్నతులు కల్పిస్తూ దేవదాయశాఖ బదిలీ చేసింది. రాపూరు మండలం పెంచలకోన లక్ష్మీనృసింహస్వామి ఆలయ ఈవో కోవూరు జనార్దనరెడ్డికి సహాయ కమిషనర్‌గా పదోన్నతి కల్పించి జొన్నవాడ కామాక్షీతాయి సమేత మల్లికార్జున స్వామి ఆలయానికి బదిలీ చేశారు. అక్కడ ఇన్‌చార్జి ఈవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న వి.గిరికృష్ణను వేదగిరి క్షేత్రానికి పరిమితం చేశారు. అలాగే నెల్లూరు నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి ఆలయ ఈవోగా పనిచేస్తున్న డబ్బుగుంట వెంకటేశ్వర్లుకు సహాయ కమిషనర్‌గా పదోన్నతి ఇచ్చి తిరుపతి జిల్లా సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయానికి బదిలీ చేశారు. అలాగే రాయలసీమ జిల్లాలకు ఆర్‌జేసీగా ఉన్న కేవీ సాగర్‌బాబుకు డిప్యూటీ కమిషనర్‌గా పదోన్నతి కల్పించి పెంచలకోన లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి బదిలీ చేశారు. ఆయన శనివారం కోన ఆలయానికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు.

వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

నాయుడుపేట, ఫిబ్రవరి 10: వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని టీడీపీ పట్టణ అధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి అన్నారు. నాయుడుపేటలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నాయుడుపేట, సూళ్లూరుపేట మున్సిపాలిటీల్లో శాశ్వత నీటి పథకం, సమ్మర్ స్టోరేజీ పనులను టీడీపీ ప్రభుత్వం రూ.310 కోట్లతో ప్రారంభించిందన్నారు. అయితే ఎన్నికల కోడ్‌తో పనులు ఆగిపోయాయని, వైసీపీ ప్రభుత్వం రీ టెండర్లు పిలిచి బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు వెళ్లిపోయారని అన్నారు. కార్యక్రమంలో దాసరి సాధికార సమితి రాష్ట్ర సభ్యుడు ఇమ్మిడిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు దందోలు కృష్ణారెడ్డి, కొండూరు మూర్తి, చరణ్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం

గూడూరు, ఫిబ్రవరి 10: పేదల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పరిమల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో కరపత్రాలను పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయన్నారు. నిత్యావసరాల ధరలను అదుపు చేయకపోవడంతో పేదప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అనేక సంక్షేమ పథకాలను అమలు పరచడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగజలాలు తీసుకురావడంలో వైసీపీ విఫలం: టీడీపీ

వాకాడు, ఫిబ్రవరి 10: తెలుగుగంగ జలాలను తీసుకురావడంలో వైసీపీ విఫలమైందని తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి కుంచం దయాకర్ విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు 18వేల ఎకరాలకు పైగా రైతులు వరి సాగు చేపట్టారని, వివిధ దశల్లో ఉన్న పంటకు నీరందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇటీవల వైసీపీ వెంకటగిరి ఇన్‌చార్జి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సీఎం జగన్‌ను కలిసి గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలకు సాగు, తాగు నీరు అందించాలని కోరడంతో రైతులు ఆశలు పెంచుకున్నారని చెప్పారు. అయితే నేడు, రేపూ అంటూ కాలయాపన చేస్తుండడంతో పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత టీడీపీ హయాంలో తెలుగుగంగలో డెడ్ స్టోరేజ్ ఉన్నప్పటికీ స్వర్ణముఖినదిలోకి గంగజలాలను విడుదల చేశారని అన్నారు. గంగ జలాలను విడుదల చేస్తారో లేదో వైసీపీ నాయకులు స్పష్టత ఇవ్వాలని ల్సిన దయాకర్ అన్నారు. ఈ విషయమై ఇరిగేషన్ డీఈ సుబ్బారావును వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ తెలుగుగంగ కెనాల్‌లో డెడ్ స్టోరేజ్ 3 టీఎంసీలు మాత్రమే ఉందన్నారు. గంగజలాలను సాగుకు విడుదల చేస్తే రానున్న రోజుల్లో తాగునీటికి ఇబ్బందులు పడుతామని చెప్పారు. రైతులు బోర్లలో నీటిని వినియోగించుకొని పంటలను రక్షించుకోవాలన్నారు.

వైసీపీ కక్ష సాధింపులు మానుకోవాలి



సమావేశంలో టీడీపీ నాయకులు

గూడూరు, ఫిబ్రవరి 10: వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపులకు పాల్పడడం మానుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి నారాయణ విద్యాసంస్థలపై రెవెన్యూ, డ్రగ్స్ కంట్రోల్ అధికారులు, పోలీసులు సోదాలు చేయడం తగదన్నారు. ఎన్నికల వేళ నారాయణను ఏదో రూపంగా కేసుల్లో ఇరికించాలనే కుట్రలో భాగంగానే ఈ దాడులు జరిగాయన్నారు. ఎన్ని కేసులు పెట్టినా భయపడేదే లేదన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడి, చంద్రన్నపాలనకు స్వాగతం పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లురాజు, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్‌రహీం, రవీంద్రరెడ్డి, వాటంబేడు శివకుమార్, నరసింహులు, హరిబాబు, అల్లీహుస్సేన్, ప్రణీత్, సునీల్, సందీప్, దయాకర్ పాల్గొన్నారు.

వైసీపీ ఆటలు ఇక సాగవ్: టీడీపీ



జలీల్ అహ్మద్

కోట, ఫిబ్రవరి 10: ప్రతిపక్ష నాయకులే లక్ష్యంగా వేధింపులకు పాల్పడుతున్న వైసీపీ ఆటలు ఇక ఎంతోకాలం సాగవని టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ అన్నారు. కోటలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి నారాయణకు చెందిన కార్యాలయాల్లో రెవెన్యూ, డ్రగ్స్ కంట్రోల్, పోలీసులు దాడులు చేయడం దుర్మార్గమన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఎలాగైన నారాయణను ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశంతోనే ఈ దాడులు జరిగాయన్నారు. ఎంత వెతికినా అక్రమాలు జరిగినట్లు ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో అధికారులు తోకముడుచుకుని వెళ్లారని అన్నారు. ఎన్నికుట్రలు చేసినా మరో 3 నెలల్లో వైసీపీ దుష్టపాలన అంతమై, అధికారంలోకి రావడం ఖాయమని జలీల్ అహ్మద్ స్పష్టం చేశారు.

గూడలిలో 'పల్లెకు పోదాం'

కోట, ఫిబ్రవరి 10: మండల పరిధిలోని గూడలిలో శనివారం బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ మండల బీజేపీ అధ్యక్షుడు సారంగం రమేష్‌బాబు, పరుశురాంసాయి, భూదేవయ్య, మహేశ్వర్ ఇంటింటా తిరిగి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.

వసతి గృహాల్లో తనిఖీలు

కోట, ఫిబ్రవరి 10: కోటలోని బీసీ బాలుర వసతి గృహం, నెల్లూరుపల్లిలోని బీసీ బాలుర వసతి గృహాలను అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటేష్ శనివారం తనిఖీ చేశారు. ఆయా వసతిగృహాల్లో వసతులను, విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పాటించకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట వార్డెన్లు శ్రీనివాసులు, గజేంద్ర ఉన్నారు.

లక్ష్మీనరసింహస్వామికి పూజలు

చిల్లకూరు, ఫిబ్రవరి 10: మండలంలోని కలవకొండ గ్రామంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామికి శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం స్వామివారికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రికి పల్లకీసేవ జరిపారు. భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

వెంకటగిరి టౌన్, ఫిబ్రవరి 10: దేశవ్యాప్తంగా ఈనెల 16న నిర్వహించే గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని రైతు కూలీ సంఘం నాయకుడు వీవీ రమణయ్య అన్నారు. శనివారం కర్ణకమ్మ వీధిలోని పార్టీ కార్యాలయంలో అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్లు తెచ్చి కార్మిక వర్గానికి ద్రోహం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో వ్యవసాయ రంగం కుదేలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వడ్డిపల్లి చెంగయ్య, బాలకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పాత స్నేహితులను కలిపేందుకు క్రికెట్ పోటీలు



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న రాజేష్‌రంజన్

చిల్లకూరు, ఫిబ్రవరి 10: పాత స్నేహితులు అందరూ ఒక్కచోటకు చేరి సరదాగా గడిపేందుకు క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని కృష్ణపట్నంపోర్టు పీఆర్వో రాజేష్‌రంజన్, హెచ్‌ఎం శివసుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం చిల్లకూరు మండలంలోని ఏరూరులోని శివగణేష్ క్రీడామైదానంలో సీనియర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలస్థాయి క్రికెట్ పోటీలను వారు బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఎన్నో ఏళ్ల క్రితం క్రికెట్ ఆడుతూ స్నేహితులైన వారంతా అసోసియేషన్‌ను ఏర్పాటు చేసి ప్రతి ఏడాది ఫిబ్రవరి రెండో శనివారం, ఆదివారం క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మధు, రఘుబాబు, మోహన్, చేవూరు నాగరాజు, చిరంజీవి, వెంకటేశ్వర్లు, మునిశేఖర్‌గౌడ్, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిరప సాగులో యాజమాన్య పద్ధతులపై అవగాహన

వెంకటగిరిటౌన్, ఫిబ్రవరి 10: మిరపసాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులపై ఉద్యానవనశాఖ అధికారి ఆనంద రెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. శనివారం మండల పరిధిలోని తిమ్మాయగుంట, పంజాం గ్రామాల్లో ఆయన పర్యటించారు. మిరప సాగుకు 10 డిగ్రీల నుంచి 35డిగ్రీల వరకు ఉష్ణోగ్రత వాతావరణ అనుకూలంగా ఉంటుందన్నారు.